నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | శుక్రవారం 13-12-2019 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 118 | పేజీలు: 4 | వెల: రూ.1/-

ఎన్‌కౌంటర్‌లో

ఇద్దరు మావోయిస్టులు మృతి

ఛత్తీస్‌గఢ్, డిసెంబర్ 12: రాష్ట్రంలోని సుకుమా జిల్లా మొర్పల్లి... తిమ్మాపూరం మధ్య అటవీ ప్రాంతంలో కూబింగ్ నిర్వహిస్తున్న పోలీసులు లక్ష్యంగా మావోయిస్టులు రెండు మందుపాతరలు పేల్చారు. ఈ ఘటనలో ఒక జవాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం పోలీసులకు - మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలం నుంచి భారీగా పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

దిశ నిందితుల

ఎన్‌కౌంటర్‌పై విచారణ!

- ముగ్గురు సభ్యులతో కమిషన్‌ను నియమించిన సుప్రీంకోర్టు
- ఆరునెలల్లో నివేదిక ఇవ్వాలని కమిషన్‌కు ఆదేశం
- కమిషన్ ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని సూచన
- ఎన్‌కౌంటర్ వెనుక ఎలాంటి దురుద్దేశం లేదు
- సుప్రీంకు వెల్లడించిన ప్రభుత్వ తరపు న్యాయవాది
- నిజానిజాలు ప్రజలకు తెలియాలి
- ఎన్‌కౌంటర్ తీరుపై అనుమానాలను తొలగించాల్సిన అవసరముందన్న సీజేఐ

న్యూఢిల్లీ, డిసెంబర్12(ఆర్ఎన్ఎ) : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిశ నిందితుల ఎన్‌కౌంటర్‌పై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. దిశ హత్యాచారం కేసులో నిందితుల ఎన్‌కౌంటర్‌ను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై రెండో రోజు గురువారం విచారణ ముగిసింది. ఈ మేరకు ఉన్నత స్థాయి విచారణకోసం ముగ్గురు సభ్యులతో సుప్రీంకోర్టు కమిషన్‌ను నియమించింది. వీరిలో విశ్రాంత న్యాయమూర్తులు వీఎస్ సిర్పుర్కార్, రేఖ (బాంబే హైకోర్టు మాజీ న్యాయమూర్తి), మాజీ సీబీఐ అధికారి కార్తికేయన్‌లను ధర్మాసనం నియమించింది. ఈ కమిషన్‌కు వీఎస్ సిర్పుర్కార్ నాయకత్వం వహించనుండగా, వీరికి సీఆర్‌పీఎఫ్ భద్రత కల్పిస్తుందని ధర్మాసనం వెల్లడించింది. అంతేకాక, కమిషన్‌కు అయ్యే ఖర్చులను కూడా తెలంగాణ ప్రభుత్వమే భరించాలని ఆదేశించింది. ఈ కమిషన్ హైదరాబాద్‌లో సరైన ప్రదేశంలో ఉండి విచారణ జరపాలని కోర్టు సూచించింది. తొలి విచారణ మొదలు పెట్టిన తేదీ నుంచి ఆరు వారాల్లో సుప్రీంకోర్టుకు నివేదిక అందించాలని సీజేఐ ఆదేశించారు. అంతేకాక, ఈ కేసు విచారణలో మీడియాతోపాటు సామాజిక మాధ్యమాలపై నియంత్రణ ఏర్పర్చాలని సీజేఐ ఆదేశించారు. వాదనల్లో భాగంగా ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరగాల్సిన అవసరం ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది.

దీనిపై విచారణ కమిటీని నియమిస్తామని కోర్టు వెల్లడించింది. అయితే, దీనిపై ఇప్పటికే సిట్ దర్యాప్తు మొదలైందని, ఎన్‌హెచ్‌ఆర్సీ కూడా విచారణ చేసిందని తెలంగాణ తరపు వాదనలు వినిపిస్తున్న న్యాయవాది ముకుల్ రోహద్గీ కోర్టుకు తెలియజేశారు. ఈ నేపథ్యంలో మళ్లీ మరో ఉన్నత స్థాయి కమిటీ విచారణ అవసరం ఉందా? అనేది పరిశీలించాలని రోహద్గీ కోర్టుకు విన్నవించారు. నిందితులు చేసిన ఎదురు దాడి, వారు పారిపోతున్న తీరుకు సంబంధించి తమ వద్ద పూర్తి ఆధారాలున్నాయని స్పష్టం చేశారు. ఈ ఘటనపై తొలుత పిటిషనర్‌ను ప్రశ్నించిన ధర్మాసనం.. ఇందులో మీకు ఆసక్తి ఎందుకని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్.ఏ. బాబ్డే ప్రశ్నించారు. అయితే, ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిన ఎన్‌కౌంటర్ అయినందువల్లే తాను సుప్రీంకోర్టును ఆశ్రయించానని పిటిషనర్ మండి స్పష్టం చేశారు. దీనిపై పూర్తి సమాచారం ప్రభుత్వం నుంచి రాబట్టాలని మండి ధర్మాసనాన్ని కోరారు. ఘటన జరిగిన సమయంలో ఏం జరిగిందో ఎవ్వరికీ తెలియదని, ఆ స్థలంలో ఎవరెవరు ఉన్నారని సీజేఐ ప్రశ్నించారు. దీనికి తెలంగాణ తరపున వాదనలు వినిపిస్తున్న మాజీ అటార్నీ జనరల్ ముకుల్ రోహద్గీ వాదనలు వినిపిస్తూ.. ఎన్‌కౌంటర్ జరిగిన తీరును ప్రతి సన్నివేశాన్ని వివరించారు. ఈ క్రమంలో నిందితులు పోలీసుల వద్ద తుపాకీలు లాక్కొని కాల్పులు జరిపారా? అని సీజేఐ ప్రశ్నించారు. దీనికి ముకుల్ రోహద్గీ సమాధానమిస్తూ.. వారు తుపాకీలు లాక్కొని పోలీసులపైకి కాల్పులు జరిపారని చెప్పారు. ఈ క్రమంలో ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయని, కానీ వారి బల్లెట్లు పోలీసులకు తగలలేదని, తూటాలు గురి తప్పాయని చెప్పారు. కానీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి స్పందిస్తూ.. ఎన్‌కౌంటర్ జరిగిన తీరుపై అనుమానాలున్నాయని, ప్రజలకు నిజానిజాలు తెలియాల్సిన అవసరం ఉందని సీజేఐ వ్యాఖ్యానించారు.

తెలంగాణ సర్కార్ ఆర్థిక క్రమశిక్షణ

కేబినేట్ నిర్ణయంతో ఇక ఖర్చులపై ఆంక్షలు

హైదరాబాద్,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): బుధవారం రాత్రి జరిగిని కేబినేట్‌లో పలు కీలకనిర్ణయాలు తీసుకున్నారు. ఆర్థిక మాద్యం ప్రభావాన్ని గ్రహించి అన్ని శాఖల్లో నిధుల ఖర్చుపై నియంత్రణ పాటించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, బకాయిలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అన్ని శాఖలు విధిగా నియంత్రణ పాటించాల్సిందేనని, కేటాయింపులకు మించి ఒక్క రూపాయి కూడా అదనంగా ఏ శాఖ ఖర్చు చేయడానికి వీల్లేదని ఆయన చెప్పారు. సరైన ఆర్థిక క్రమశిక్షణ తోనే పరిస్థితిని ఎదుర్కోగలమని కెసిఆర్ సూచించారు. అంతేకాకుండా దుమ్ముగూడెంలో గోదావరిపై 320 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసే విధంగా బ్యారేజి నిర్మించాలని, రూ. 3,482 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే ఈ బ్యారేజికి అయ్యే ఖర్చును రెండు సంవత్సరాల బ్జడెట్లలో కేటాయించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. 37 టిఎంసిల నిల్వ సామర్థ్యం, 63 మీటర్ల ఎత్తు, భూసేకరణ అవసరం లేకుండా బ్యారేజి నిర్మాణానికి ప్రతిపాదనను ఆమోదించింది. అంతేకాకుండా మధ్యమానేరు వరకు 3 టిఎంసిల నీటిని ఎత్తిపోసే పనులను కూడా చేపట్టాలని కేబినెట్ నిర్ణయించింది. గ్రామాల్లో పచ్చదనం-పరిశుభ్రత ప్లలెప్రగతి పురోగతిపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. ప్రజల నుంచి విశేష ఆదరణ లభించినా అధికారులు ఎందుకు విఫలమయ్యారని సిఎం కెసిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రముఖరచయిత,నటుడు

గొల్లపూడి కన్నుమూత

చెన్నైలో చికిత్సపొందుతూ మృతి

రచయిత,ప్రయోక్త,నటుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలి

గొల్లపూడి మృతికి సినీ పరిశ్రమ దిగ్భ్రాంతి

చెన్నై,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): ప్రముఖ నటుడు,రచయిత,ప్రయోక్త గొల్లపూడి మారుతీరావు(80) కన్నుమూశారు. చెన్నైలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. 250కి పైగా చిత్రాలలో నటించిన గొల్లపూడి విజయనగరంలో జన్మించారు. ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య చిత్రంతో నటుడిగా సినీరంగ ప్రవేశం చేశారు. ఆయన మృతి టాలీవుడ్ పరిశ్రమకి తీరని లోటు. గొల్లపూడి ఆత్మకి శాంతి కలగాలని సినీ ప్రముఖులు నివాళి అర్పించారు. 1939 ఏప్రిల్ 14న విజయనగరంలో గొల్లపూడి జన్మించారు. గొల్లపూడి మారుతీ రావు విజయనగంలోని ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించాడు. ఆయన తల్లిదండ్రులు అన్నపూర్ణ, సుబ్బారావు. వారు జీవితాంతం విశాఖపట్టణం లోనే నివాసమున్నారు. సి.బి.ఎం. ఉన్నత పాఠశాల, ఎ.వి.ఎన్ కళాశాల మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయములలో మారుతీరావు విద్యాభ్యాసం సాగింది. ఆయన మ్యాథమేటికల్ భౌతిక శాస్త్రములో బి.యస్‌సీ (ఆనర్స్) చేశాడు. ఈయన అన్నపూర్ణ, సుబ్బారావుకి అయిదో కొడుకు. 13 ఏళ్ల వయస్సులోనే ఆల్ ఇండియా రేడియోలో ఉద్యోగం సంపాదించారు. గొల్లపూడి .. డాక్టర్ చక్రవర్తి చిత్రానికి ఉత్తమ రచయితగా నంది పురస్కారం అందుకున్నారు. గొల్లపూడి నటించిన చివరి చిత్రం జోడీ. 14 ఏళ్ళకే ఆశాజీవీ మొదటి కథ రాసారు. కె విశ్వనాథ్ తొలి చిత్రం ఆత్మగౌరవం చిత్రానికి రచయితగా గొల్లపూడి పని చేశారు. గొల్లపూడి మారుతీరావు కుమారుడు దివంగత గొల్లపూడి శ్రీనివాస్ పేరుమీద,. గొల్లపూడి శ్రీనివాస్ మెమోరియల్ ఫౌండేషన్ ప్రతి ఏట ఆగష్టు 12 న ,ఉత్తమ ప్రతిభను కనపరిచిన డెబ్యూ డైరెక్టర్ కి గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డును ప్రదానం చేస్తుంది.గొల్లపూడి మారుతీ రావు కుమారుడు,గొల్లపూడి శ్రీనివాస్ ప్రేమ పుస్తకం అనే సినిమాను డైరెక్ట్ చేస్తున్నప్పుడు ప్రమాద వశాత్తు మరణించారు. ఆయన జ్ఞాపకార్థం మారుతీరావుగారు దేశంలోని వివిధ భాషల్లో ఉత్తమ ప్రతిభను కనపరిచిన డెబ్యూ డైరెక్టర్లకు గొల్లపూడి శ్రీనివాస్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ అవార్డులను ప్రదానం చేస్తున్నారు. మారుతీరావును ఒక్క భారతదేశంలోనే కాకుండా వివిధ దేశాల్లో అనేక బిరుదులు, సన్మానాలు వరించాయి. ఉత్తమ కథా రచయితగా, స్క్రీన్ ప్లే రచయితగా, సంభాషణల రచయితగా, నటుడిగా ఐదు సందర్భాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి నంది అవార్డును అందుకున్నాడు. అంతే కాకుండా నాటకాల్లో ఆయనకు పలు పురస్కారాలు లభించాయి.

సిఎం కెసిఆర్ సంతాపం

సుప్రసిద్ధ రచయిత, నటుడు, సంపాదకుడు గొల్లపూడి మారుతీరావు మృతిపట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలుగు సినిమా రంగానికి ఆయన చేసిన సేవలను ముఖ్యమంత్రి కొనియాడారు. తెలుగు సాహిత్యంపై ఆయన వ్రాసిన పరిశోధనాత్మక రచనలు, నాటకాలు తెలుగు భాషాభివృద్ధికి దిశానిర్దేశనం చేసాయని ముఖ్యమంత్రి అన్నారు. మారుతీరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సీనియర్ నటుడు శ్రీ గొల్లపూడి మారుతీ రావు మృతి పట్ల సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్ర దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు. రచయిత, వ్యాఖ్యాతగా కూడా గొల్లపూడి మారుతీ రావు రాణించారని గుర్తు చేశారు. సుమారు 250 కి పైగా చిత్రాలలో నటించిన ఆయన 6 నంది అవార్డులు అందుకున్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఎంతో గుర్తింపు పొందారు. ఈయన మృతి తో చిత్ర పరిశ్రమ ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

క్యాబ్‌పై ఎవరూ ఆందోళన పడొద్దు

- అసోం ప్రజలకు ట్విటర్‌లో మోదీ హామీ

న్యూఢిల్లీ, డిసెంబర్12(ఆర్ఎన్ఎ) : క్యాబ్‌పై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మీ హక్కులను ఎవరూ హరించలేరని ప్రధాని మోదీ అన్నారు. పౌరసత్వ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఈశాన్య రాష్ట్రమైన అసోంలో పెద్ద ఎత్తున నిరసన జ్వాలలు రేగిన నేపథ్యంలో నరేంద్రమోదీ ట్విటర్‌లో స్పందించారు. క్యాబ్‌పై ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని, మీ హక్కులను ఎవరూ హరించలేరని అసోం ప్రజలకు హామీ ఇచ్చారు. పౌరసత్వ సవరణ బిల్లుపై అసోం సోదరసోదరీమణులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మీ హక్కులను, ప్రత్యేకమైన గుర్తింపును, అందమైన సంస్కృతిని ఎవరూ హరించలరని, ఆ సంస్కృతి, గుర్తింపు వృద్ధి చెందుతూనే ఉంటాయన్నారు. అందుకు నాదీ హామీ అని మోదీ తెలిపారు. అసోం ప్రజల రాజకీయ, భాషా, సాంస్కృతిక, భూహక్కులను రాజ్యాంగబద్ధంగా పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం, నేను పూర్తిగా కట్టుబడి ఉన్నామని మోదీ ట్విటర్‌లో పేర్కొన్నారు. పొరుగు దేశాల్లో మతపరమైన పీడనకు గురై భారత్‌లో ఆశ్రయం కోరి వచ్చిన శరణార్థులకు పౌరసత్వం కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభల్లోనూ ఆమోదం లభించిన విషయం తెలిసిందే. అయితే, ఈ బిల్లును వ్యతిరేకిస్తూ అసోంలో ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు.

మోదీజీ మీ ట్వీట్ వాళ్లు చదవలేరు - కాంగ్రెస్

పౌరసత్వ సవరణ బిల్లు(క్యాబ్) గురించి మోదీజీ మీరు హామీ ఇస్తూ చేసిన ట్వీట్‌ను అసోం ప్రజలు చదవలేరంటూ కాంగ్రెస్ చురకలు వేసింది. బిల్లుకు వ్యతిరేకంగా ఈశాన్య రాష్ట్రమైన అసోంలో పెద్ద ఎత్తున నిరసన జ్వాలలు చెలరేగిన విషయం తెలిసిందే. దీనిపై మోదీ స్పందిస్తూ క్యాబ్‌పై ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదంటూ ట్విటర్ వేదికగా ఆయన అసోం ప్రజలకు హామీ ఇచ్చారు. దీనిపై కాంగ్రెస్ వ్యంగ్యంగా ట్వీట్ చేసింది. మోదీజీ అసోంలో ఉన్న మన సోదర, సోదరీమణులకు మీరు హామీ ఇస్తూ చేసిన ట్వీట్‌ను వాళు చదవలేరని, మీరు మరిచిపోయిన ట్లున్నారని, అక్కడ ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారంటూ కాంగ్రెస్ పార్టీ ట్వీట్ చేసింది.

ఉచితంగా ఫిజియోథెరపీ సేవలు

హ్యూమానిటీ ఫౌండేషన్ ప్రకటన

హైదరాబాద్,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): రాష్ట్రవ్యాప్తంగా పేదలు, అనాథలకు ఉచిత ఫిజియోథెరపీ వైద్యసేవలను అందించనున్నట్లు హ్యూమానిటీ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కొండ శ్రీనివాస్‌రావు తెలిపారు. నగరంలోని కాచిగూడలోని హ్యూమానిటీ ఫౌండేషన్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. గత 27 సంవత్సరాలుగా వేలమంది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్యసేవలను అందిస్తూ, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఫీవర్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఫిజియోథెరపీ సెంటర్‌లో ప్రతిరోజు అత్యధునిక పరికరాలతో షుగర్, బీపీ, థైరాడ్, కీళ్ల నొప్పులకు, మోకాళ్ల నొప్పులు, నడుము, మెడ, లావు, పొట్ట తగ్గడానికి, నరాలకు సంబంధించిన వ్యాధులు, షుగర్, బీఎంఐ టెస్టులు ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడే రోగులకు ఫిజియోథెరపీ చికిత్సతో ఉచితంగా మ్బైల్ సర్వీస్ ద్వారానే ఇంటి వద్దనే వైద్య సేవలను అందించనున్నట్లు ఆ పేర్కొన్నారు. ఆపాదలో ఉన్నవారిని అదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఈ ఫిజియోథెరపీ వైద్యశిబిరాన్ని ఇప్పటి వరకు వేలాదిమంది రోగులు సద్వినియోగం చేసుకున్నారని పేర్కొన్నారు. అవకాశాన్ని తెలంగాణలోని పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. వివరాలకు 9949238492, ఫివర్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న హ్యూమానిటీ ఫౌండేషన్‌లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

రచయితగా లబ్ధప్రతిష్టుడు గొల్లపూడి

ఆయన రాసిన కళ్లు నాటకం ఎంఎలో పాఠ్యాంశం

పలు అవార్డులు,రివార్డులు ఆయనకు సొంతం

హైదరాబాద్,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): గొల్లపూడి మారుతీ రావు నటుడిగానే కాదు రచయితగాను మంచి పేరు ప్రఖ్యాతలు పొందారు. ఆయన రాసిన తొలి కథ ఆశాజీవి. రేనాడు అనే స్థానిక పత్రికలో డిసెంబర్ 9,1954న ఇది వెలువడింది. ఇక ఆయన చేసిన కొన్ని రచనలను భారతదేశంలోని విశ్వవిద్యాలయాల్లో పాఠ్యాంశాలుగా వాడుతున్నారు. తెలుగు నాటకరంగం మీద ఆయన వ్రాసిన వ్యాసాల వరంవరను ఆంధ్ర విశ్వవిద్యాలయం లోని థియేటర్ ఆర్ట్స్ విభాగంలో పాఠ్యపుస్తకంగా నిర్ణయించారు. గొల్లపూడి రాసిన కళ్ళు నాటకం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎంఎ తెలుగు విద్యార్థులకు పాఠ్యపుస్తకంగా ఉంది. ఈ నాటకం ఆధారంగా కళ్లు సినిమాను ఎంవి రఘు దర్శకత్వంలో తీసారు. ఇది మంచి చిత్రంగా మన్నన పొందింది. ఆయన రచనల మీద పరిశోధన చేసి, ఎం.ఫిల్, మరియు డాక్టరేట్లు సాధించిన వారు కూడా ఉన్నారు. చాలా సెమినార్లలో మారుతీరావు కీలకోపన్యాసకునిగా వ్యవహరించాడు. తెలుగు సాహిత్యం మీద ఆయన వ్రాసిన రెండు పరిశోధన పత్రాలు ఆంధ్రవిజ్ఞాన సర్వస్వం 11వ సంపుటిలో ప్రచురితమయ్యాయి. ఒక రంగంలో రాణించడమే కష్టమైన ఈ రోజుల్లో ఎన్నో రంగాల్లో పరిపూర్ణత సాధించిన బహుకళాప్రపూర్ణుడు గొల్లపూడి మారుతీరావు. ఈయన విలక్షణ నటుడు, ప్రతి నాయకుడు, రచయిత, కవి, జర్నలిస్టు, ప్రసంగీకుడు. ఇలా పలు రంగాల్లో రాణించిన గొల్లపూడి మారుతీరావుకు ఐదు సార్ల నంది అవార్డులు వరించాయి. గొల్లపూడి నాలుగు సార్లు నంది అవార్డులు అందుకున్నారు. 1963లో డాక్టర్ చక్రవర్తి సినిమాకు ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయిగా, 1965లో ఆత్మగౌరవం అనే సినిమాకి ఉత్తమ రచయితగా, 1989లో కళ్ళు అనే రచన సినిమాగా వచ్చింది. దీనికి ఉత్తమ రచయితగా, 1991లో మాస్టారి కాపురం సినిమాకు గానూ ఉత్తమ సంభాషణల రచయితగా నంది అవార్డులు అందుకున్నారు గొల్లపూడి. అప్పాజోశ్యుల విష్ణుభట్ల ఫౌండేషన్ జీవన సాఫల్య అవార్డు, గురజాడ అప్పారావు, పురస్కారం, పులికంటి కృష్ణా రెడ్డి పురస్కారం, ఆత్రేయ స్మారక పురస్కారం, రాజ్యలక్ష్మి అవార్డు, సాహిత్య అకాడమీ అవార్డు, వంశీ బర్కిలీ అవార్డు, శ్రీ పాద సుబ్రహ్మణ్య శాస్త్రి అవార్డు, కొండముది శ్రీరామ చంద్రమూర్తి అవార్డు, లోక్‌నాయక్ ఫౌండేషన్ అవార్డు ఇలా ఎన్నో అవార్డులు పొందారు గొల్లపూడి.

ఈశాన్య రాష్ట్రాల్లో.

కాంగ్రెస్ నిప్పు పెడుతుంది

- కాంగ్రెస్ పార్టీ ప్రకటనలతో ప్రజలు తప్పుదోవ పట్టొద్దు
- రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం పనిచేస్తుంది
- జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ

రాంచీ, డిసెంబర్12(ఆర్ఎన్ఎ) : దేశంలోని ఈశాన్య రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ నిప్పు పెడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ ధ్వజమెత్తారు. గురువారం జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధన్‌బాద్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల సభలో మోదీ ప్రసంగించారు.

కాంగ్రెస్ పార్టీ ప్రేరేపణ లతో భారత పౌరసత్వ(సవరణ) బిల్లును వ్యతిరేకిస్తూ ఈశాన్య రాష్ట్రాల ప్రజలు ఆగ్రహంతో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లును కాంగ్రెస్ రాజకీయం చేస్తోందన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లోని ప్రతిఒక్కరికి భరోసా ఇస్తున్నారన్నారు. ఈ బిల్లు ఆమోదం వల్ల అసోం, ఇతర రాష్ట్రాల సంప్రదాయాలు, సంస్కృతి, భాషతో పాటు ఇతర వాటికి ఎలాంటి భంగం కలగదన్నారు. ఈ రాష్ట్రాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పని చేస్తుందని మోదీ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటనలతో ప్రజలు తప్పుదోవ పట్టొద్దు అని మోదీ విజ్ఞప్తి చేశారు. దేశ ప్రజలందరూ భారతీయ జనతా పార్టీని నమ్ముతున్నారు. ఇచ్చిన హామీలను బీజేపీ నెరవేర్చడం వల్లే ప్రజలకు తమ పార్టీపై నమ్మకం కుదురుతుందన్నారు మోదీ.

భారతీయ జనతా పార్టీ అయోధ్య అంశాన్ని శాంతియుతంగా పరిష్కరించగలిగింది. అయోధ్యపై కాంగ్రెస్ వివాదం సృష్టించిందే తప్ప ఆ సమస్యను పరిష్కరించలేకపోయిందని మోదీ అన్నారు. రామమందిరం నిర్మాణానికి తాము ఓ మార్గాన్ని చూపించామన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో మైనార్టీ శరణార్థులకు సరైన రక్షణ కల్పించలేదన్నారు. దేశంలోని మైనార్టీ శరణార్థుల సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ గత కొన్నేళ్లుగా చెప్పుకొస్తుందని, కానీ వారికోసం ఆ పార్టీ చేసిందేమి లేదన్నారు. పౌరసత్వ సవరణ బిల్లు కారణంగా ఈశాన్య రాష్ట్రాలకు ఎటువంటి నష్టం వాటిల్లదని, అసోంతో పాటు ఇతర రాష్ట్రాల సంస్కృతి సంప్రదాయాలు, భాషతో పాటు ఇతర ఏ విషయాలపైనా క్యాబ్ ప్రభావం ఉండదన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి కోసమే కేంద్రం పనిచేస్తుంది. కాంగ్రెస్ ప్రకటనలతో తప్పుదారి పట్టొద్దు. ఈశాన్య రాష్ట్రాల్లో అలజడులు సృష్టించేందుకు వాళు ప్రయత్నిస్తున్నారని మోదీ తెలిపారు.

కేదార్‌నాథ్‌లో భారీగా మంచు

మైనస్ 7 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు

న్యూఢిల్లీ,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): కేదార్‌నాథ్‌లో భారీ మంచు కురుస్తున్నది. ఆలయ పరిసరాలన్నీ మంచు ఫలకాలుగా మారిపోయాయి. అక్కడ మైనస్ 7 డిగ్రీల ఉష్ణోగత్ర నమోదవుతోంది. మరో వారం రోజుల పాటు కూడా జ్యోతిర్లింగ క్షేత్రంలో భారీ మంచు కురవనున్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తున్నది. ఉత్తరాఖండ్‌తో పాటు హిమాచల్ ప్రదేశ్‌లో కూడా మంచు కురుస్తున్నది. షిమ్లాలోని నార్కండ ప్రాంతం మంచు అందాలతో పరవశించిపోతున్నది.

లోక్‌సభకు వృద్ధుల సంరక్షణ బిల్లు

న్యూఢిల్లీ,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): ఇకపై తల్లిదండ్రులు, వృద్ధులను ఉద్దేశపూర్వకంగా వేధింపులకు గురిచేస్తే వారికి ఆరు నెలల వరకు జైలుశిక్ష, రూ. 10 వేల జరిమానా లేదా రెండూ గానీ విధించేందుకు చట్టం రానున్నది. ఈ మేరకు తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ, సంక్షేమ (సవరణ) బిల్లు-2019ను కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రి థావర్‌చంద్ గెహ్లోట్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. తల్లిదండ్రులు/ వృద్ధులను భౌతికంగా గానీ, మానసికంగా గానీ వేధించే కొడుకు, కూతురు, సవతి పిల్లలు, దత్తత పిల్లలు, అల్లుడు, కోడలు, మనుమడు, మనుమరాలు, మైనర్ల గార్డియన్లకు ఈ బిల్లు వర్తిస్తుంది.

పబ్‌జీ మాయలో ప్రాణాలు తీసుకున్న యువకుడు

గేమ్ ఆడుతూ నీటికి బదులు యాసిడ్ తాగడంతో ఘటన

భోపాల్,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): పబ్‌జీలో ఆటలో పడి ఓ యువకుడు నీళ్లకు బదలుగా యాసిడ్ తాగి చనిపోయిన సంఘటన స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్‌లో సౌరభ్ యాదవ్(20), సంతోష్ శర్మ (25) అనే ఇద్దరు యువకుడు గ్వాలియర్ నుంచి అగ్రా వెళ్తున్నారు. సౌరభ్ యాదవ్ ఫోన్‌లో పాటలు వినుకుంటూ పబ్‌జీ గేమ్ ఆడుతున్నాడు. గేమ్‌లో మునిగిపోయిన యాదవ్ వాటర్ కోసం బ్యాగ్‌ను తెరిచి యాసిడ్ బాటిల్ తీసి తాగాడు. రైలు ధోలాపూర్‌లో ఉన్నప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు నిలిపివేయాలని ఎంత బతిమాలిన ఎవరు పట్టించుకోలేదని సంతోష్ శర్మ వాపోయాడు. రైలు అగ్రా చేరుకునేసరికి సౌరభ్ యాదవ్ చనిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బంగారు అభరణాలు శుభ్రం చేయడానికి తన బ్యాగ్‌లో యాసిడ్ బాటిల్ పెట్టుకున్నానని, అది నీళ్ల బాటిల్ అనుకొని తన స్నేహితుడు యాసిడ్ తాగాడని శర్మ పోలీసులకు తెలిపాడు. ఉద్దేశపూర్వకంగానే యాసిడ్ బాటిల్ తన కుమారుడికి శర్మ ఇచ్చాడని యాదవ్ తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి
- కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

రంగారెడ్డి, డిసెంబర్12(ఆర్ఎన్ఎ) : రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, ప్రభుత్వ అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. గురువారం ఆయన ఘట్‌కేసర్‌లోని బాలికల, బాలుర పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడారు.. బాగా చదువుకోవాలనీ, జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని వారికి సూచించారు. ఉపాధ్యాయులనుద్దేశించి మంత్రి మాట్లాడు తూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని, తద్వారా వారు ఉన్నత స్థాయికి ఎదిగేలా బాధ్యతల తీసుకోవాలని అన్నారు. పిల్లలతో స్నేహంగా ఉండాలనీ, వారికి భయపెట్టకుండా, ప్రేమగా పాఠాలు భోదించాలని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న పునర్నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. కార్మికులతో మాట్లాడిన మంత్రి.. పనులు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నించారు. పనుల్లో నాణ్యత ఉండాలని వారికి సూచించారు. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ఏ అభివృద్ధి పనై

నేటినిజం
శుక్రవారం 13-12-2019

"జనవాక్యన్తు కర్తవ్యం"

అధికారం, బాధ్యత, సమస్యలు, పరిష్కారాలు ప్రజలవి. ఈ ధ్యాస పెరిగినప్పుడు విస్తరించినప్పుడు ప్రజలు సహజంగానే రాజ్యాంగ ప్రక్రియలో భాగస్వాములు కాగలరు! వర్తమాన సమాజంలో ఇలా భాగస్వామ్యం వహించడానికి వౌలిక మాధ్యమం 'వోటు' వేయడం. వోటు వేయడం ద్వారా సమాజంలోని ప్రతి ఒక్కరు స్వీయ మత అభిప్రాయ ఆవిష్కరణ చేయగలుగుతున్నాడు. ఇది భావస్వేచ్ఛకు, భౌతిక స్వేచ్ఛకు ప్రాతిపదిక! విదేశీయ దురాక్రమణ సమయంలోను, విదేశీయుల బీభత్స పాలన సమయంలోను ఈ స్వేచ్ఛ భంగపడింది, ఈ ప్రజాస్వామ్య స్ఫూర్తి భగ్నమైంది. ఈ దేశం పట్ల మమకారం లేని ఈ దేశాన్ని మాతృభూమిగా భావించని విదేశీయులు పాలకులుగా చెలామణి అయ్యారు. అందువల్ల "జనవాక్యన్తు కర్తవ్యం" ప్రజల మాట ప్రకారం పాలన నిర్వహించాలి- అన్న రాజ్యాంగ సూత్రం వమ్మయిపోయింది. 'పాలకులు, పాలితులు వేఱువేఱు' అన్న వికృతి వ్యవస్థీకృతం అయింది. ఈ వికృత వ్యవస్థ శతాబ్దులపాటు కొనసాగడం వల్ల మన దేశంలో, విదేశీయుల దురాక్రమణ పూర్వం నాటి రాజ్యాంగ స్వభావం ప్రజాస్వామ్య ధ్యాస సన్నగిల్లిపోయాయి. విదేశీయ విముక్తి జరిగిన తరువాత తొలి రోజులలో ప్రజలు "ఎవరు పాలిస్తేనేమి? పీడించడానికి... పరాయి అయితేనేమి? తల పగులకొట్టడానికి!" అన్న నిరాశాభావాలను ఆవిష్కరించడం చరిత్ర! కానీ క్రమంగా దశాబ్దులుగా ప్రజాస్వామ్య ధ్యాస పెరిగింది, స్వభావ పునరుద్ధరణ జరుగుతోంది! "ఇది మా ఇల్లు మేమే నిర్వహించుకుంటాము'' అన్న స్వభావానికి విస్తృతి "ఇది మా గ్రామం దీన్ని మేమే నిర్వహించుకుంటాము...''అన్న ప్రజాస్వామ్య స్ఫూర్తి. మన రాష్ట్రాన్ని, దేశాన్ని మనమే నిర్వహించుకోవాలన్న నిష్ఠకు ప్రతీక 'వోటు' వేయడం!

గతంలో ఈ 'నిష్ఠ'ను విదేశీయ దురాక్రమణ దిగమింగింది. ఈ గ్రహణం వదలిపోయింది. 'నిష్ఠ' మళ్లీ వికసిస్తోంది. కానీ 'ప్రపంచీకరణ' ఫలితంగా విస్తరిస్తున్న వాణిజ్య నిష్ఠ జాతీయ స్వభావ నిష్ఠను దిగమింగుతుండడం నడుస్తున్న చరిత్ర! 'బహుళ జాతీయ వాణిజ్య సంస్థలు' పెద్దపెద్ద వాణిజ్య సామ్రాజ్యాలను ఏర్పాటు చేస్తున్నాయి. ఫలితంగా దేశం పట్లకాక వాణిజ్య సంస్థల పట్ల విధేయతను, నిబద్ధతను ప్రదర్శిస్తున్న ఆర్థిక జీవులుగా యువజనులు తయారవుతున్నారు. "క్యాంపస్ సెలక్షన్లు, పెద్ద జీతాలు, పరమ సుఖాలు, విదేశాలలో ఉద్యోగాలు..."వంటి "వాణిజ్య పదజాలం" యువజనులను, విద్యార్థులను ముంచెత్తుతోంది. స్వదేశ నిష్ఠకు మళ్లీ భంగం కలుగుతోందన్న అనుమానాలు అతార్కికం కాదు. అందువల్ల ప్రపంచీకరణ మాయాజాలంలో యువజనులు బందీలు కాకుండా ఉండగలగడం కూడ ప్రధానం! ఆర్థిక ప్రగతితోపాటు సాంస్కృతిక సుగతి పట్ల కూడ అవగాహన పెరగాలి! ఇలాంటి అవగాహన యువజనులలో "తప్పక వోటు వేయాల"న్న 'విలాసాన్ని'-ఎంపొందిస్తుంది! వోటు వేయడం జీవన రీతి కావాలి!! మొత్తం ప్రజలు భోజనం చేస్తున్నట్టుగా మొత్తం వయోజనులు వోట్లు వేయడం ప్రజాస్వామ్య పరిణతకు పరాకాష్ఠ. ఇలా వంద శాతం 'పోలింగ్' జరిగే ఆదర్శం శుక్రవారం ఎందుకు ఆకృతిని ధరించరాదు??

మహిళలకు భరోసాగా దిశ చట్టం

హైదరాబాద్, డిసెంబర్ 12:దిశ అత్యాచారం,హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన వేళ తాజాగా దీనిపై ఆందోళనలు ఇంకా కొనసాగుతున్నాయి. హైకోర్టు,సుప్రీం కోర్టుల్లో ఎన్‌కౌంటర్‌పై విచారణ సాగుతోంది. ఈ దశలో ఎపి సర్కార్ ఓ సంచలన నిర్ణయం తీసుకుని దిశ చట్టాన్ని తీసుకుని వచ్చింది. ఇలాంటి చొరవ తీసుకుని ఓ పటిష్ట చట్టం తీసుకుని రావడం నిజంగా అభినందనీయం. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు కఠిన శిక్షలు పడేలా చూడాలని.సత్వర శిక్షలు అమలు చేయాలని యావత్ దేశం కోరుకుంటున్న వేళ ఎపి సిర్కార్ దిశ చట్టాన్ని రూపొందించడం హర్షణీయం.మహిళలు, బాలికలపై అత్యాచారాలు వంటి అఘాయిత్యాలకు పాల్పడితే ఉరిశిక్ష విధించేలా దజవ చట్టాన్ని రూపొందించారు. దీనిని నిర్ధారించే ఆధారాలున్నప్పుడు 21 రోజుల్లోనే తీర్పు ఇచ్చేలా చారిత్రాత్మక ముసాయిదా బిల్లుకు ఆంధ్రప్రదేశ్ కేబినెట్ బుధవారం ఆమోదం తెలపడం ద్వారా దేశానికి ఎపి ఆదర్శంగా నిలిచింది. ఏపీ క్రిమినల్ లా చట్టం-2019కి ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. మహిళలపై అత్యాచారానికి పాల్పడితే అతి త్వరగా నిందితులకు మరణశిక్ష పడేలా చట్టం తీసుకొచ్చింది. ఇటువంటి కేసుల్లో నిందితులను దోషులుగా నిర్ధారించే ఆధారాలున్నప్పుడు మూడు వారాల్లోగా అంటే 21 వర్కింగ్ డేస్ ల్లో తీర్పు వచ్చేలా క్రిమినల్ లా చట్టంలో మార్పులు చేసేందుకు కేబినెట్ ఆమోదం పలికింది. ఇటువంటి కేసుల్లో వారం రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలి..14 రోజుల్లో విచారణ పూర్తి చేయాలి..ముత్తం 21 రోజుల్లో కోర్టుల్లో తీర్పు వచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో ప్రస్తుతం అత్యాచారాల కేసుల్లో నాలుగు నెలల్లోగా తీర్పు రావాలనే ఉంది. దీన్ని నాలుగు నెలల నుంచి 21 రోజులకు కుదిస్తూ చేసిన బిల్లుకు ఏపీ కేబినెట్ ఆమోదం పలికింది. మహిళలు, చిన్నారులపై నేరాల విచారణకు ప్రతి జిల్లాలోను ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్ని ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయం జరిగింది. అత్యాచారం, యాసిడ్ దాడులు, వేధింపులు, లైంగిక వేధింపులు వంటి హింసాత్మక ఘటనల్లో నేరాల విచారణకు ప్రతి జిల్లాల్లోను ప్రత్యే కోర్టుల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అంతేకాదు సోషల్ మీడియా వేధికగా బాధిత మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాలకు అడ్డుకట్టవేసేలా కేబినెట్ నిర్ణయించింది. మహిళలను కించపరిచేలా చేస్తున్న చర్యల్ని ఖండించింది. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా పోస్టింగ్ లు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపనుంది. కేంద్రం కూడా ఇలాంటి చట్టాన్ని తీసుకుని రావడం ద్వారా దేశంలో అత్యాచారాలకు అడ్డుకట్ట వేసే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టాలి. మహిళలు, బాలికలపై క్రూరమైన నేరాలకు పాల్పడే వారికి ఇక జీవితం ఉండదనే రీతిలో స్పష్టమైన సంకేతాలు ఇచ్చేలా ఆంధ్రప్రదేశ్ క్రిమినల్ లా సవరణ చట్టం-2019 కి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ దిశ యాక్ట్‌ను తీసుకురావాలని ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. ఈ చట్టంలో భాగంగా మహిళలు,చిన్నారులపై నేరాల విచారణకు ప్రతి జిల్లాకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేస్తారు. మహిళలు, బాలికలపై అత్యాచారాలకు పాల్పడాలంటే హడలెత్తేలా కొత్తచట్టం తీసుకొస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన హామీకి అనుగుణంగా 'ఏపీ దిశ' చట్టాన్ని రూపొందించారు. ఆడవాళ్లపై అకృత్యాలు జరిగిన వెంటనే ఉపశమనం కలిగే చట్టం రావాలని తల్లిదండ్రులు, ప్రతి మహిళ, చెల్లి, ప్రతి ఇంట్లోని ఆడపిల్ల ఎదురు చూస్తోంది. ఈ దశలో ఇలాంటి కఠిన చట్టం తీసుకుని రావాలని నిర్ణయం తీసుకుని, అందుకు అనుగుణంగా ఈ కొత్త చట్టం తీసుకొస్తున్నామని ప్రకటించారు. ఈ మేరకు ఇటీవల అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏపీ దిశ చట్టంతో పాటు మహిళలు,

చిన్నారుల భద్రత కోసం ఇండియన్ పీనల్ కోడ్‌లో అదనంగా 354(ఇ), 354 (ఎఫ్) సెక్షన్లను చేర్చే ముసాయిదా బిల్లులకు కూడా కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఇప్పుడు ఎపి ప్రభుత్వం కఠిన చట్టంతో మహిళలకు భరోసా ఇస్తోంది. ఎమ్మెల్యే రోజా అన్నట్లుగా మహిళాంధ్రప్రదేశ్‌గా ఎపి చరిత్రలో నిలబడ నుంది. నిజంగా ఇలాంటి చట్టాలు తీసుకుని వచ్చి, దుండగులను కఠినంగా అణచివేస్తే తప్ప మహిళలకు రక్షణ ఉండదు. ఏపీ కేబినెట్ మహిళలకు అండగా ఉండేలా చారిత్రక బిల్లుకు ఆమోదం తెలిపింది. ఏపీలో దిశ చట్టాన్ని అభినంది స్తున్నట్లు నటుడు చిరంజీవి ప్రకటించారు. దిశా చట్టంపై ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినంద నీయమని మహిళా సవఘాలు కూడా ప్రకటించాయి. లైంగిక వేధింపులకు గురవుతున్న మహిళలు, చిన్నారులకు ఈ చట్టం భరోసా కల్పిస్తుందన్నారు. సత్వర న్యాయం కోసం తొలి అడుగులు పడటం హర్షణీయమన్నారు. నేరం మొదటిసారి చేస్తే.. రెండేళ్ల జైలు శిక్ష, రెండోసారి చేస్తే నాలుగేళ్ల జైలుశిక్ష పడేలా కఠిన నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పిల్లలపై లైంగిక వేధింపులు, నేరాలకు పాల్పడితే 354 (ఎఫ్) సెక్షన్ కింద ఐదేళ్ల నుంచి పదేళ్ల పాటు జైలుశిక్ష..పోక్సో చట్టం కింద ఇప్పటి వరకూ 3 నుంచి ఐదేళ్లు జైలు శిక్ష ఉన్న ఈ శిక్షను పెంచుతూ బిల్లులోని అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇవన్నీ అమల్లోకి రానున్నాయి. కఠిన చట్టాలు అవసరమన్నది గుర్తించి దనీఇకి దిశ చట్టంగా తీసుకుని రావడం మంచి నిర్ణయంగా చూడాలి. రాష్ట్రాల్లో కాకుండా కేంద్రమే ఇలాంటి కఠిన చట్టాలు తీసుకుని వచ్చి ఆదర్శంగా నిలవాలి. అప్పుడే మహిళలకుభరోసా ఉంటుంది.

మోడీకి మనోబలాన్ని ఇచ్చిన గుజరాత్ నివేదిక

గోద్రా అల్లర్లలో ప్రమేయం లేదన్న నానవతి కమిషన్ నివేదిక
కుట్రలతో చేసిన ఆరోపణలకు ఇక చెల్లుచీటి

న్యూఢిల్లీ,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): గుజరాత్‌లో సబర్మతి ఎక్స్‌ప్రెస్ బోగీని తగులబెట్టిన ఘటనలో కరసేవకులు మాడి మసయ్యారు. ఈ ఘటన దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కలవివేసింది. దీంతో ఆనాడు గుజరాత్‌లో ప్రజలు సహజంగానే ఆందోళనకు దిగారు. ఘటనను తట్టుకోలేక పోయారు. దీంతో కొందరు రెచ్చిపోయిమారణకాండకు దిగారు. ఈ అనివార్య ఘటనలో కొందరు మరణించారు. ఇదంతా ఆనాటి సిఎంగా ఉన్న మోడీ ఆదేశాల మేరకే జరిగిందన్న ప్రచారం జరిగింది. సహజంగానే దీనిపై విపక్షాలు మోడీపై విరుచుకుపడ్డాయి. సబర్మతీ ఎక్స్‌ప్రెస్ ఘటనకు సంబంధించిన నివేదిక తొలిభాగం 2009లోనే వెలువడింది. తదనంతర మారణకాండకు సంబంధించిన రెండవభాగం శ్రీకుమార్ హైకోర్టులో కేసు వేసిన నేపథ్యంలో విడుదలైంది. కమిషన్ నిర్ధారణలను అటుంచితే, కరసేవకుల సజీవదహనానికి హిందువులను ప్రతీకారం తీర్చుకోనివ్వవలసిందిగా ముఖ్యమంత్రి నరేంద్రమోదీ ఆదేశాలున్నందున తదనుగుణంగా వ్యవహరించమంటూ అప్పటి డీజీపీ పోలీసులను ఆదేశించారని శ్రీకుమార్ కమిషన్‌కు తెలియచేశారు. మంత్రులు, పోలీసు ఉన్నతాధికారులు, ఇతర పెద్దలు ఊచకోతలు యథేచ్ఛగా సాగేట్టు ఇచ్చిన ఆదేశాల మొబైల్ ఫోన్ రికార్డులను రాహుల్ శర్మ సమర్పించారు. అయితే అదంతా కట్టుకథ అని తదనంతర విచారాణలో తేలింది. తాజాగా నానావతి కమిషన్ నివేదిక కూడా దీనిని సమర్థించింది. ఈ మేరకునివేదికను సమర్పించింది. దేశవ్యాప్త ఎన్నార్సీ, పౌరసత్వ సవరణ బిల్లు,ఇటీవల 370 రద్దు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న దశలో గుజరాత్ ప్రభుత్వం ఐదేళ్ళక్రితం నాటి నానావతి కమిషన్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టడం, అందులో మోడీకి క్లీన్ చిట్ దక్కడం హర్షణీయం. కుట్రలతో మోడీని తక్కువ చేసి చూపాలన్న కుహనా లౌకిక వాదులకు ఇదో చెంపపెట్టు. గుజరాత్ ఊచకోతల నిందనుంచి మోడీ బయటపడం అభినందనీయం. అడ్డగోలు అబద్దాలతో మోదీ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు స్వచ్ఛంద సంస్థలు, విదేశీశక్తులు కుట్రపన్నాయన్న బీజేపీ నాయకుల వాదనకు మరింత బలం చేకూరింది. .మోదీ మాత్రమే కాదు, ఆయన మంత్రివర్గ సహచరుల్లో ఒక్కరు కూడా ఈ ఊచకోతలకు కుట్రపన్నినట్టుగా, ప్రోత్సహించినట్టుగా, దిశానిర్దేశర చేసినట్టుగా ఆధారాలు లేవని కమిషన్ తేల్చేసింది. పదిహేనువందల పేజీల నివేదికలో ప్రధానంగా పోలీసులనే తప్పుబడుతూ, పోలీసులు బాధ్యతగా వ్యవహరించలేదనీ, సంఖ్య తక్కువైనందునో, ఆయుధబలంలేనందునో మారణకాండను నిలువరించలేకపోయారని ప్రకటించింది. ఊచకోతల వెనుక రాష్ట్రప్రభుత్వ హస్తం ఉన్నదంటూ అప్పట్లో కీలకస్థానాల్లో ఉన్న ముగ్గురు ఐపీఎస్ అధికారులు ఆర్.బి. శ్రీకుమార్, రాహుల్ శర్మ, సంజీవ్ భట్‌లు సమర్పించిన సాక్ష్యాలు, ఆధారాలను తోసిపుచ్చడమే కాక వారి విశ్వసనీయతనే ప్రశ్నించింది. దనపు డీజీపీగా ఉన్న శ్రీకుమార్, అహ్మదాబాద్ డిప్యూటీ కమిషనర్‌గా ఉన్న శర్మ, ఇంటెలిజెన్స్ విభాగంలో ఉన్న భట్ సమర్పించిన సీడీలు, ఫ్యాక్స్‌లు, ఆడియో రికార్డులు విశ్వసించదగినవి కావనీ, వాటిలో అనేకం నకిలీవని కమిషన్ పేర్కొన్నది. మొత్తంగా గోద్రా అల్లర్లు అంతా బూటకమని తేలింది. అలాగే మోడీపై కావాలని పన్నిన కుట్రలు చేశారని నివేదిక ద్వారా తేలింది. మొత్తంగా ఇప్పుడు మోడీకి ఈ నివేదిక కొంత మనోబలాన్ని ఇచ్చిందనే చెప్పాలి.

ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి

అవినీతికి దూరంగా పనిలో నిష్ణాతులు కావాలి
తహసిల్దార్లకు కలెక్టర్ సూచన

వరంగల్,డిసెంబర్12(ఆర్ఎన్ఎ):డిప్యూటీ తహసీల్దా రుగా ఎంపికైన వారు నిజాయితీగా పనిచేసి ప్రజల మన్నలను పొందాలని జిల్లా కలెక్టర్ శ్రీ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ తహసీల్దార్గా గా నియమించబడ్డ అభ్యర్థులకు కలెక్టర్ నియామక పత్రాలను అందజేశారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన శాఖ రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ రికార్డు శుద్ధీకరణ ప్రతి జిల్లాలో ప్రక్షాళన పూర్తికా వస్తుందని కొన్ని మండలాల్లో సరైన గత రికార్డులు లేక ఇంకా 10 నుండి 15 శాతం వరకు పెండింగ్లో ఉన్నాయని మీరంతా ఉన్నత చదువులు చదివి ఎంపికైన దృష్ట్యా ప్రజలకు అందుబాటులో ఉండాలని మండల కేంద్రంలో లో జవాబుదారీతనంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. ప్రజలు, రైతులు సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని ఉత్తమ సేవలందించి ప్రజల మన్నలను పొందాలని పారదర్శకంగా చిత్తశుద్ధితో అంకితభావంతో పని చేసిన సందర్భంలో ప్రజలు గౌరవించడంతో పాటుగా గుర్తు పెట్టుకుంటారని అవినీతి అక్రమాలు తావివ్వకుండా పనిచేయాలని చెప్పారు. రెవెన్యూ చట్టాలను అవగాహన చేసుకుని ముందుకు పోవాలని అన్నారు. పనితీరును బట్టి మంచి వ్యక్తి గా గుర్తింపు పొందుతారని ప్రజలకు ఉత్తమ సేవలందించిన అప్పుడు వ్యక్తిగత గౌరవం దక్కమే కాకుండా కుటుంబ గౌరవంతో పాటుగా ఇతరులకు ఆదర్శప్రాయులుగా నిలిచే అవకాశముందని చెప్పారు. ఎంపికైనవారు నూతన టెక్నాలజీతో వినూత్న ఆలోచనతో పనిచేసి శాఖ ఉన్నతికి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎంపికైన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపికైన 103 మందిలో నలుగురు అభ్యర్థులు హాజరు కాలేదని 7 ఎస్టీ అభ్యర్థులు ఎంపిక కాగా వారి కుల ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు పంపడం జరిగిందని మొత్తం 92 మందికి నియామక పత్రాలను ఈ సందర్భంగా కలెక్టర్ అందజేశారు. నియామక పత్రాలను పొందినవారు 60 రోజులు విధులకు హాజరుకు అవకాశముందని అయినప్పటికీ తొందరగా విధులకు హాజరుకావాలని తమ జాయినింగ్ రిపోర్టును అర్బన్ కలెక్టరేట్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఏడాదిపాటు శిక్షణ పడుతుందని చెప్పారు. రెవెన్యూ చట్టాలు ప్రభుత్వ ఉత్తర్వులు అవగాహన చేసుకోవాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ దయానంద్ మాట్లాడుతూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. నియామక పత్రాలు పొందినవారు రేపటినుండి జాయిన్ కావాలని అందరూ చిత్తశుద్ధి అంకితభావంతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్పెషల్ కలెక్టర్ శ్రీమణి చౌదరి కలెక్టరేట్ పరిపాలనాధికారి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ భవనాలు త్వరగా పూర్తి కావాలి: మంత్రి

హైదరాబాద్,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): ఆత్మగౌరవ భవనాల నిర్మాణంతో ఆయా కులాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బంజారాహిల్స్‌లో నిర్మాణంలో ఉన్న బంజారాభవన్, కొమరంభీం భవన్‌ల నిర్మాణ ప్రగతిని మంత్రి సత్యవతి బుధవారం పరిశీలించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధతో 40కోట్లరూపాయల వ్యయంతో ఈ రెండు భవనాలను అతి త్వరలో పూర్తిచేసేందుకు క్షేత్ర స్థాయి ఇంజనీర్లకు, కాంట్రాక్టర్లకు మంత్రి సత్యవతి సూచనలు చేశారు. జనవరి 15వ తేదీలోపు వీటిని పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న పై కప్పు నిర్మాణాలు, సీలింగ్, ఎలక్ట్రికల్, వాటర్‌సప్లయ్, సిమెంట్ కాంక్రీటు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని అన్నారు. ఒక ప్రణాళికా ప్రకారం అన్నిపనులు పూర్తిచేయాలని ఆదేశించారు. మంత్రి వెంట గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి బెనహర్ మహేష్‌దత్‌ఎక్కా ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

పౌరసత్వ బిల్లుతో అట్టుడుకుతున్న ఈశాన్యం

భయాలు వద్దని ప్రధాని మోడీ హామీ
ఇది కేవలం శరణార్థులకు మాత్రమే ఉద్దేశించిందన్న షా

న్యూఢిల్లీ,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): పౌరసత్వ సవరణ బిల్లు రాజ్యసభలోనూ ఆమోదం పొందడంతో ఈశాన్య రాష్ట్రాల్లో ఆందోళనలు కొనసగాతూనే ఉన్నాయి. అసోం, త్రిపురల్లో నిరసన జ్వాలలు తీవ్రస్థాయిలో చెలరేగుతున్నాయి. ఆందోళనలను అడ్డుకునేందుకు అసోంలో బుదశారం రాత్రి నుంచి నిరవధిక కర్ఫ్యూ విధించారు. అయితే కర్ఫ్యూ నిబంధనలను ఉల్లంఘించి గురువారం ఉదయం ప్రజలు రోడ్లపైకి చేరి నిరసనలు చేపట్టారు. దీంతో ఆర్మీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించింది. అటు దిబ్రుగఢ్ జిల్లాలోనూ కర్ఫ్యూ విధించారు. అయినప్పటికీ ఆందోళనకారులు బయటకు వచ్చి నిరసనలకు పాల్పడ్డారు. అసోం ముఖ్యమంత్రి శర్వానంద సోనోవాల్ ఇంటిపై ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. గౌహతిలో ఉదయం 11 గంటలకు పెద్ద ఎత్తున ఆందోళన చేసేందుకు ఆల్ అసోం స్టూడెంట్స్ యూనియన్ పిలుపునిచ్చింది. త్రిపురలోనూ ఆందోళనలు కొనసాగుతున్నాయి. నిరసనల కారణంగా కోల్‌కతా, అసోం మధ్య పలు విమాన సేవలను నిలిపివేశారు. పౌరసత్వ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఈశాన్య రాష్ట్రమైన అసోంలో పెద్ద ఎత్తున నిరసన జ్వాలలు రేగిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందించారు. క్యాబ్‌పై ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని, మీ హక్కులను ఎవరూ హరించలేరు.. అంటూ ట్విటర్ వేదికగా అసోం ప్రజలకు హామీ ఇచ్చారు. 'పౌరసత్వ సవరణ బిల్లుపై అసోం సోదరసోదరీమణులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ హక్కులను, ప్రత్యేకమైన గుర్తింపును, అందమైన సంస్కృతిని ఎవరూ హరించలేరు. ఆ సంస్కృతి, గుర్తింపు వృద్ధి చెందుతూనే ఉంటాయి. అందుకు నాదీ హామీ. అసోం ప్రజల రాజకీయ, భాషా, సాంస్కృతిక, భూ హక్కులను రాజ్యాంగబద్ధంగా పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం, నేను పూర్తిగా కట్టుబడి ఉన్నాం' అని మోదీ ట్విటర్‌లో పేర్కొన్నారు. పొరుగు దేశాల్లో మతపరమైన పీడనకు గురై భారత్‌లో ఆశ్రయం కోరి వచ్చిన శరణార్థులకు పౌరసత్వం కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభల్లోనూ ఆమోదం లభించిన విషయం తెలిసిందే. అయితే, ఈ బిల్లును వ్యతిరేకిస్తూ అసోంలో ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఇది కేవలం శరణార్థులుగా వచ్చిన వారి కోసమే అని హోంమంత్రి అమిత్ షా కూడా పదేపదే స్పష్టం చేశారు.

తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

నిధుల విడుదలలో మొండిచేయి
ఎంపిలు ఆందోళన చేసినా గుర్తించరా?
కేంద్రం తీరుపై మండిపడ్డ ప్రత్యేక ప్రతినిధి చారి

న్యూఢిల్లీ,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులపై స్పష్టమైన హామీని ఇవ్వడంలో విఫలమైన కేంద్రంపై తమపోరాటం కొనసాగుతుందని ఢిల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్. వేణుగోపాలచారి అన్నారు. ఇంతకాలం తాము సంయమనంతో వ్యవహరించామని అన్నారు. తమ ఎంపిలు పార్లమెంటులో పోరాడినా లాభం లేకుండా పోయిందన్నారు. కేంద్రం నీతి ఆయోగ్ ఏర్పాటు చేసినప్పుడు చేసిన ప్రకటనలకు తాజాగా అనుసరిస్తున్న విధానాలకు పొంతన లేకుండా ఉందన్నారు. నిధుల విడుదలలో తెలుగు రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందన్నారు. బిజెపి ఎంపిలు కూడా తప్పుదోవ పట్టించడం తగదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని వారు గుర్తించాలన్నారు. హస్తినలో టీఆర్ఎస్ ఎంపీలు పోరుబాట పట్టి విషయం తెలిపే వరకు ఇంతకాలం అంతా సవ్యంగా సాగుతన్న భ్రమలో ఉన్నారని అన్నారు. జీఎస్టీ బకాయిలు 4,531 కోట్ల రూపాయలు సహా రాష్ట్రానికి రావాల్సిన 29వేల 891 కోట్ల రూపాయల నిధులు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని టీఆర్ఎస్ ఎంపీలు డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్రం నాన్చుడు వైఖరిపై పార్లమెంటు లోపల, వెలుపల నిరసన వ్యక్తం చేశారు. కేంద్రం తెలంగాణపై చిన్నచూపు చూస్తోందని చారి విమర్శించారు. పార్లమెంటు ఆవరణలోనూ టీఆర్ఎస్ ఎంపీలు కేంద్రం తీరుపై ఆందోళనకు దిగిన ఎలాంటి హామీ దక్కలేదన్నారు. ఈ సమస్య తెలంగాణకు సంబంధించిందే కాదని.. దాదాపు తొమ్మిది రాష్ట్రాలకు సంబంధించిందన్నారు. కేంద్రం వెంటనే నిధులు విడుదల చేయాలని తెలిపారు. తమ ఎంపిలు పార్లమెంట్ వేదికగా ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. ఇదిలావుంటే తెలంగాణపై కేంద్రం చిన్నచూపు చూస్తోందని టీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావు ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇప్పటైనా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నీతి ఆయోగ్ కింద మిషన్ భగీరథకు కేటాయించిన నిధుల విడుదలలో జాప్యం చేయడం సరికాదన్నారు. ఆర్థిక సంఘం బకాయిలు, గ్రామీణాభివృద్ధి నిధులు తక్షణమే విడుదల చేయాలని ఎంపీ నామా కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు. తెలంగాణకు రావాల్సిన జీఎస్టీ బకాయిలు, వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇతర నిధులన్ని వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

కర్నాటక కాంగ్రెస్‌కు జవసత్వాలు

కొత్త రక్తం ఎక్కించేందుకు ప్రయత్నాలు
మల్లికార్జున ఖర్గేకు పిసిసి బాధ్యతలు అప్పగించే యోచన?

బెంగళూరు,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): ఇటీవలి ఉప ఎన్నికల ఫలితాల అనంతరం కర్నాటకపై కాంగ్రెస్ దృష్టి సారించింది. రాష్ట్ర కాంగ్రెస్ పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసే దిశగా పార్టీ అధిష్ఠానం పావులు కదుపుతోంది. రాష్ట్ర పార్టీలో జవసత్వాలు నింపే సమర్థుడైన నేత కోసం అన్వేషిస్తోంది. గుండూరావు, సిద్దరామయ్యల రాజీనామాలతో సమర్థ నేతల అవసరాన్నిగుర్తించింది. రాష్ట్ర పార్టీ శ్రేణులను ఏకతాటిపై నడిపిం చడంలో విఫలమైన ఇన్‌చార్జ్ కె.సి.వేణుగోపాల్ స్థానంలో మరోమారు ప్రముఖ నేత గులాంనబీ ఆజాద్‌ను నియమించాలని ఆలోచిస్తోంది. గులాంనబీ ఆజాద్‌ను ఇన్‌చార్జ్‌గా నియమించి కేపీసీసీ అధ్యక్ష పగ్గాలు మల్లికార్జున ఖర్గేకు అప్పగించాలని పార్టీలో ఒక వర్గం కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీకి సూచించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రముఖ దళితనేత కేంద్ర మాజీ మంత్రి కె.హెచ్.మునియప్ప, లోక్‌సభలో కాంగ్రెస్ మాజీ నేత మల్లికార్జున ఖర్గే, మాజీ మంత్రి డి.కె.శివకుమార్‌ల పేర్లు ప్రముఖంగా పరిశీలిస్తున్నట్టు తెలిసింది. సీనియర్‌లు ఈసారి ప్రచార కార్యక్రమాలకు దూరంగా ఉండిపోవడాన్ని గమనించిన అధిష్ఠానం వీరికి తగిన ప్రాధాన్యత కల్పించాలని ఆలోచిస్తోంది. సీనియర్‌లను విశ్వాసంలోకి తీసుకుంటూనే జూ

మేడారానికి కొత్త వెలుగు

ప్లాస్టిక్ వాడకుండా కఠిన చర్యలు
కలెక్టర్ ఆదేశాలతో ప్లాస్టిక్‌పై మొదలైన యుద్ధం

ములుగు,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): మరో రెండు నెలల్లో ప్రారంభంకానున్న మేడారం జాతరలో ప్లాస్టిక్ వినియోగంపై ఆంక్షలు విధించారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమం చేపట్టింది. ప్రజలను, వ్యాపారులను, భక్తులను చైతన్యం చేస్తోంది. ఆసియా ఖండంలోనే అదిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం జాతరను ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా చేపట్టేందుకు జిల్లా స్థాయి అధికారులు సమర్థ వంతంగా పనిచేయాలని కలెక్టర్ చింతకుంట నారాయణరెడ్డి సూచించారు. వచ్చే ఫిబ్రవరి 5,6,7,8 తేదీలలో జరిగే మేడారం జాతరను పర్యావరణానికి హాని కలుగకుండా, ప్లాస్టిక్ రహిత జాతరగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపా రు. జాతరకు హాజరయ్యే భక్తులు బట్ట సంచులను వెంట తెచ్చుకొని ఎ÷-లాస్టిక్‌ను నిషేధించాలని ఆయన అన్నారు. ఎ÷-లాస్టిక్ బ్యా గులకు బదులు ప్రతి ఒక్కరూ జూట్, బట్ట, పేపర్ బ్యాగులను వాడాలని అన్నారు. హోటళ్లు, ఫంక్షన్‌హాళు, మటన్, చికెన్, కిరాణ, అన్ని వాణిజ్య సంస్థలకు అధికారులతో ఎప్పటికప్పుడు ప్రభుత్వకార్యాలయాల్లో సైతం ప్లాస్టిక్ కనిపించకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఎ÷-లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువులను ఖచ్చితంగా వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమం తక్షణమే అమలుకావాలని, జనవరి 1వ తేదీ నుంచి ములుగు జిల్లాలో ప్లా స్టిక్ నిషేధాన్ని పకడ్బందీగా చేపట్టే కార్యాచరణపై ఆయన ఇటీవల అధికారులలు పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జనవరి 1వ తేదీ నుంచి జిల్లాలో ఎక్కడా ప్లాస్టి క్ వాడటం, సరఫరా కావడం లాంటివి కనిపించరాదని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వర్తక, వ్యాపార, వాణిజ్య సంస్థలకు అధికారులు భారీగా జరిమానాలు విధించాలని ఆదేశించారు. మేడారం జాతరలో ప్లాస్టిక్ సేకరణకు 40కేంద్రాలను గుర్తించి స్నాప్ సేకరణదారులకు ఎ÷-లాస్టిక్‌ను అప్పగించనున్నట్లు తెలిపారు. జాతర ప్రాంతాల్లో ప్లాస్టిక్‌ను ఎప్పటికప్పుడు సేకరించి ఒక ప్లాస్టిక్ ముక్క కూడా మేడారం భూమిలో మిగిలి పర్యావరణానికి నష్టం కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దేశం నలుమూలల నుంచి జాతరకు హాజరయ్యే భక్తులు ప్లాస్టిక్‌ను వెంట తేకుండా జూట్, బట్ట కాగితం, సంచులను వెంట తెచ్చుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ విస్తరి ఆకులను కూడా వాడకుండా ఎ÷-లాస్టిక్ ఫ్రీ మేడారం జాతరకు సహకరించాలని అన్నారు. ప్రపంచ ప్రఖ్యాత మేడారం జాతర వనదేవత జాతర అని, ఈ జాతరలో ప్లా స్టిక్ వాడకంతో పర్యావరణానికి, వన్యప్రాణులకు నష్టం వాటిల్లకుండా పర్యావరణ హితమైన జాతర జరిగేలా ప్రతి ఒక్కరూ ప్రతిన బూనాలని కలెక్టర్ కోరారు. ప్లాస్టిక్ నిషేధ ఉల్లంఘుటనకు పాల్పడితే రూ.5వే లకు తగ్గకుండా జరిమానాలను విధించ నున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు. ఈ మేరకు జాతర ఏర్పాట్ల దగ్గర ఇప్పుడు ప్రచారం మొదలయ్యింది. ప్రధానంగా వ్యాపారులకు ముందే హెచ్చరికలుచేశారు.

ఇస్రో చరిత్రలో పీఎస్ఎల్వీ రాకెట్ పాత్ర

అత్యంత కీలకంగా వరుస ప్రయోగాలు
పరిశోధనలపై పుస్తకాన్ని ఆవిష్కరించిన శివన్

బెంగళూరు,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): ఇస్రో ఘనతలో పీఎస్ఎల్వీ రాకెట్ పాత్ర విశేషమైనది. రికార్డుల మీద రికార్డుల తిరగరాస్తున్న ఇస్రోలో పీఎస్ఎల్వీ అత్యంత కీలకంగా మారింది. ఎన్నో అనితరసాధ్య ప్రయోగాలకు ఈ రాకెట్ సాక్ష్యంగా నిలిచింది. శ్రీహరికోట నుంచి బుధవారం రీశాట్2ను కూడా పీఎస్ఎల్వీ రాకెట్ ద్వారానే ప్రయోగించారు. పీఎస్ఎల్వీ రాకెట్‌ను ఇస్రో ప్రయోగించడం ఇది 50వ సారి. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ శివన్ ప్రత్యేక పుస్తకాన్ని ఆవిష్కరించారు. పీఎస్ఎల్వీ ఆధునీకరణలో కృషి చేసిన గత ఇస్రో శాస్త్రవేత్తల గురించి ఈ పుస్తకంలో సవివరంగా ప్రచురించారు. నేవిగేషన్ వ్యవస్థలో వస్తున్న మార్పులను ఇస్రో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూనే ఉన్నది. ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో పీఎస్ఎల్వీ ఆధునీకరణ జరిగింది. ఆ రాకెట్ పేలోడ్ సామర్థ్యాన్ని క్రమక్రమంగా పెంచుతూ వచ్చారు. ఇస్రో శాస్త్రవేత్తలు ఇవాళ రీశాట్2 ప్రయోగం తర్వాత తమ అనుభవాలను పంచుకున్నారు. ఇస్రో ఘనతలో పీఎస్ఎల్వీ పాత్రను వారు వివరించారు. ఇస్రో మేనేజ్మెంట్ వల్ల ఈ రాకెట్ రూపాంతరం చెందిన తీరును వారు వెల్లడించారు. పీఎస్ఎల్వీ రాకెట్‌ను ప్రవేశపెట్టి 26 ఏళు అవుతున్నది. రీశాట్ ప్రయోగం తర్వాత శివన్ మాట్లాడుతూ.. మాజీ శాస్త్రవేత్తలను ఆయన గుర్తు చేసుకున్నారు. అంతరిక్షంలోకి పీఎస్ఎల్వీ వెళ్లని చోటు లేదని ఆయన తెలిపారు. పీఎస్ఎల్వీ రాకెట్.. మూన్, మార్స్‌కు వెళ్లింది. ఇప్పుడు సూర్యుడి దగ్గరకు కూడా వెళ్లనున్నట్లు ఆయన చెప్పారు. ఎస్ఎస్ఎల్వీ మిషన్ కూడా ప్రయోగించాల్సి ఉన్నదన్నారు. సీ-48 ఈ ఏడాది చివరి ప్రయోగం అని శివన్ తెలిపారు. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్‌ను తొలిసారి డాక్టర్ శ్రీనివాసన్ డెవలప్ చేశారు. 26 ఏళ్ల క్రితం మొదలైన పీఎస్ఎల్వీ ప్రయాణం.. ఆ తర్వాత ఆకాశమే హద్దుగా అభివృద్ధి చెందుతూ వస్తున్నది. శ్రీనివాసన్ ఈ రాకెట్ కాన్సెప్ట్‌ను తయారు చేసినట్లు శివన్ చెప్పారు. ఆ తర్వాత మాధవన్ నాయర్ మరింత కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఇన్నాళ్లు అనేక మంది ఇస్రో శాస్త్రవేత్తలు పీఎస్ఎల్వీ రాకెట్‌కు ప్రాణం పోస్తూ వచ్చారు. ఆర్వీ పెరుమాళ్, రామకృష్ణన్, నారాయణమూర్తి, ఉన్నికృష్ణన్, జయకుమార్ లాంటి శాస్త్రవేత్తలు పీఎస్ఎల్వీ ప్రాజెక్టులకు నాయకత్వం వహించారు. అయితే పీఎస్ఎల్వీ తన కెరీర్‌లో ప్రధానంగా పేలోడ్ సామర్థ్యాన్ని పెంచుకున్నది. మొదట్లో 850 కిలోల బరువున్న పేలోడ్‌తో వెళ్లిన ఈ రాకెట్ ఇప్పుడు 1.9 టన్నుల బరువును కూడా మోసుకువెళ్లుతున్నది. రీశాట్2 చాలా సంక్లిష్టమైన ప్రయోగం అని, కానీ ఇస్రో శాస్త్రవేత్తలు దీన్ని అద్భుతంగా ప్రయోగించారని శివన్ తెలిపారు. మునుముందు మరిన్ని మిషన్లు చేపట్టాల్సి ఉన్నదని ఇస్రో చైర్మన్ తెలిపారు. ప్రతి మిషన్‌ను అత్యంత విజయవంతంగా చేపట్టాలన్నారు.

2430జీవో ఏపీ అసెంబ్లీలో రగడ

- అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటలయుద్ధం
- జీవోను వెంటనే వెనక్కి తీసుకోవాలని టీడీపీ డిమాండ్
- నిబంధనల ప్రకారమే జీవో తెచ్చామన్న సీఎం జగన్మోహన్‌రెడ్డి
- తప్పులు రాస్తే నిలదీయటం తప్పా అంటూ ఎదురుదాడి
- చంద్రబాబుకు ఇంగ్లీష్ చదవటం రాదంటూ ఎద్దేవా
- ఘాటు స్పందించిన ప్రతిపక్షనేత చంద్రబాబు
- 2430 జీవోను జాతీయ మీడియా వ్యతిరేకిస్తుంది
- వారికి ఇంగ్లీష్ చదవడం రాదని అంటారా?
- వాళ్లకు జగన్‌నే ఇంగ్లీష్ నేర్పించమనండంటూ సెటైర్లు వేసిన బాబు
- మార్షల్స్ పరిధిదాటి వ్యవహరిస్తున్నారన్న చంద్రబాబు
- వారిపై చర్యలు తీసుకోవాలని సభలో డిమాండ్

అమరావతి, డిసెంబర్12(ఆర్ఎన్ఎ) : 2430 జీవో, పలు ఛానల్స్ నిషేధంపై ఏపీ అసెంబ్లీలో గురువారం వాడీ-వేడి చర్చ జరిగింది. జీవోను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని అసెంబ్లీలో టీడీపీ సభ్యులు గళమెత్తారు. జీవో వల్ల మీడియా స్వేచ్ఛను హరించివేసినట్లవుతుందని, వెంటనే జీవోను వెనక్కి తీసుకొని మీడియాకు స్వేచ్ఛను కల్పించాలని టీడీపీ సభ్యులు కోరారు. దీంతో సీఎం జగన్మోహన్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. నిబంధనల ప్రకారమే జీవోను తెచ్చామని, తప్పుడు వార్తలు రాస్తే చూస్తూ ఊరుకోవాలా అంటూ ఎదురుదాడి చేశారు. దీంతో అధికార, ప్రతిపక్ష సభ్యుల మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. అసెంబ్లీ ప్రారంభం కాగానే టీడీపీ సభ్యులు మీడియాపై ఆంక్షలు, 2430 జీవోను రద్దు చేయాలంటూ తెలిపారు. తాము ఎలాంటి ప్లకార్డులు పట్టుకోకుండా నిరసన తెలిపినా అసెంబ్లీ గేటు దగ్గర మార్షల్స్ అడ్డుకున్నారని అచ్చెన్నాయుడు సభలో ప్రస్తావించారు. అసెంబ్లీ దగ్గర మార్షల్స్ దురుసుగా ప్రవర్తించారని.. సభను వాయిదా వేసి చీఫ్ మార్షల్‌ను పిలిపించి మాట్లాడాలని.. లేదంటే సభలో ఉండేది లేదన్నారు. చీఫ్ మార్షల్‌పై చర్యలు తీసుకోవాలని.. ఆయనపై చర్యలు తీసుకోకుంటే అసెంబ్లీలో ఉండలేం అన్నారు. దీనిపై స్పందించిన శాసనసభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి.. యనమల స్పీకర్‌గా ఉన్నప్పుడే కొన్ని నిబంధనలు పెట్టారని గుర్తు చేశారు. అసెంబ్లీ ప్రాంగణంలోనూ ప్లకార్డులు పట్టుకోకూడదని అప్పుడే నిబంధనలు పెట్టారని, మార్షల్స్ ఎవరినీ తోయలేదని, టీడీపీ సభ్యులే మార్షల్స్‌ను తోసేశారని మండిపడ్డారు. టీడీపీ సభ్యుల తీరుపైనే మార్షల్స్ ఫిర్యాదు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. జీవో నెం. 2430ని తేవడాన్ని ప్రతీఒక్కరూ వ్యతిరకిస్తున్నారని, దీని వల్ల మీడియా స్వేచ్ఛను హరించివేసినట్లవుతుందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కేవలం కక్షపూరితంగానే మీడియాపై ఆంక్షలు విధిస్తున్నారని ఇది సబబు కాదని, వెంటనే జీవోను వెనక్కి తీసుకోవాలని అచ్చెన్నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. టీడీపీ సభ్యుల వాదనలపై సీఎం జగన్మోహన్‌రెడ్డి స్పందించారు. గత ఐదేళ్లలో టీడీపీ అసెంబ్లీ జరిపిన తీరును ప్రజలంతా చూశారన్నారు. 2430 రద్దు చేయాలన్న చంద్రబాబు ధోరణి ఆశ్చర్యంగా ఉందని, జరగంది, జరిగినట్లుగా చూపించినా ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేసినా చెడ్డపేరు తీసుకోవాల్సిందేనా అంటూ ప్రశ్నించారు. అబద్దాలు రాస్తే.. ఉన్నది లేనట్లుగా రాస్తే ప్రశ్నించే హక్కు ఉందని.. అవసరమైన కేసులు పెడతామని.. 2430 జీవో చదివితే తప్పు అని ఎవరూ అనరనారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి చంద్రబాబుకు సన్నిహితులు కాబట్టి ఇలా మాట్లాడుతున్నారని విమర్శించారు. 2430 జీవోను అర్థం చేసుకోవడంలో లోపం ఉందని జగన్ అన్నారు. 40ఏళ్ల అనుభవం ఉన్న వ్యక్తికి ఇంగిత జ్ఞానం లేదా అంటూ ప్రశ్నించారు. జీవో 2430ను చంద్రబాబు చదివారా లేదా.. ఇంగ్లీష్ రాదేమో.. జీవోలో భావాన్ని చంద్రబాబు అర్థం చేసుకోవడంలో లోపం ఉందేమో అంటూ విమర్శించారు. దీనికి స్పందించిన చంద్రబాబు మాట్లాడుతూ.. సీఎం తనకు ఇంగ్లీష్ రాదన్నారని అని అవహేళన చేయడం తగదన్నారు. వెంకటేశ్వర యూనివర్సిటీలో తాను ఎంఏ చేశానని అన్నారు. జగన్ ఎక్కడ చదివారో చెబితే తానూ వెళ్లి ఇంగ్లీష్ నేర్చుకుంటాను అన్నారు. తనకు ఇంగ్లీష్ అర్థం కాదన్నారు. జాతీయ మీడియాకు అర్థం కాలేదా.. వారు ఈ జీవోను ఖండించ లేదా అంటూ ప్రశ్నించారు. వాళ్లకు జగన్ ఇంగ్లీష్ నేర్పించారా అంటూ సెటైర్లు పేల్చారు. గతంలో వైఎస్ సీఎంగా ఓ జీవోను తెచ్చారని. మీడియా నిరసన తెలిపిందని చంద్రబాబు గుర్తు చేశారు. అప్పుడు అసెంబ్లీలో కూడా తాము ప్రశ్నించామని, తర్వాత జీవోను అమలు చేయలేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని.. పులివెందుల పంచాయితీలు ఇక్కడ కుదరవు అన్నారు. పత్రికాస్వేచ్ఛను కాపాడటానికి అప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవోను రద్దు చేశారని చంద్రబాబు గుర్తు చేశారు. పత్రికా స్వేచ్ఛను హరించాలనుకోవడం సరికాదన్నారు. మీడియాకు కంట్రోల్ చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. తెల్ల పేపర్లు పట్టుకుని సభలోకి వస్తుంటే తనను అడ్డుకుంటున్నారని తెలిపారు. ప్లకార్డులు వద్దంటే సరే అన్నామని, కానీ నల్ల రిబ్బన్ లు కూడా పెట్టుకోకూడాదా అని ప్రశ్నించారు. కొత్త మార్షల్ అనుకుంటా..తన చేయి పట్టుకుని తోసేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్షల్స్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్థికశాఖ మంత్రి బుగ్గన మాట్లాడుతూ.. చంద్రబాబు మీడియా స్వేచ్ఛ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కీలకమైన బిల్లులపై చర్చించాలని.. సభను అడ్డుకునే ప్రయత్నం చేయం సరికాదన్నారు. అసెంబ్లీ మార్షల్స్‌తో టీడీపీ ఎమ్మెల్యేల వాగ్వాదానికి సంబంధించిన వీడియోను ప్రదర్శించారు. టీడీపీ సభ్యులే మార్షల్స్ పట్ల దురుసుగా ప్రవర్తించారన్నారు. ముఖ్యమంత్రిని పట్టుకొని ప్రతిపక్ష నేత ఉన్మాది అనడం సరికాదన్నారు. చంద్రబాబు క్షమాపణ చెప్పాలని బుగ్గన డిమాండ్ చేశారు. అంతకు ముందు

ఏపీ అసెంబ్లీ వద్ద గురువారం ఉదయం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. జీవో నెం. 2430ని తేవడాన్ని వ్యతిరేకిస్తూ, మూడు ఛానల్స్‌పై అసెంబ్లీలోకి రాకుండా అడ్డుకోవడాన్ని వ్యతిరేకిస్తూ టీడీపీ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు పట్టుకొని అసెంబ్లీ ఆవరణం ఎదుట నిరసన తెలిపారు. దీంతో అసెంబ్లీ వద్దకు ప్లకార్డులతో రావద్దని మార్షల్ టీడీపీ సభ్యులకు సూచించారు. ప్లకార్డులు పట్టుకుంటే ఇక్కడ నుండి పంపించివేయాల్సి వస్తుందని సూచించారు. దీంతో టీడీపీ సభ్యులు మర్షల్స్ తీరుపై నిరసన తెలిపారు. దీంతో మార్షల్స్ అక్కడి నుండి వారిని పక్కకు తప్పించే ప్రయత్నంలో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. మార్షల్స్ తీరును నిరసిస్తూ టీడీపీ అధినేత చంద్రబాబుతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. అనంతరం అసెంబ్లీలోనూ ఈ విషయంపై అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య ఘర్షణ వాతావరణం తలెత్తింది.

వివేకా హత్యను సీబీఐకి అప్పగించాలి

- నా తప్పుంటే బహిరంగంగా ఉరితీయండి
- సిట్ అధికారుల ప్రశ్నలన్నింటికి సమాధానం చెప్పా
- మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి
- ఆదినారాయణరెడ్డి, వివేకా వ్యక్తిగత కార్యదర్శిని విచారించిన సిట్

కడప, డిసెంబర్12(ఆర్ఎన్ఎ) : వివేకా హత్యను సీబీఐకి అప్పగించాలని మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సిట్ అధికారుల విచారణ కొనసాగుతోంది. ఈమేరకు ఆదినారాయణరెడ్డి గురువారం సిట్ అధికారులు ఎదట హాజరయ్యారు. దాదాపు గంటపాటు విచారణ జరిగింది. ఆదినారాయణతో పాటు వైఎస్ వివేకానందరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి కృష్ణారెడ్డి కూడా విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ.. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పానన్నారు. ఈ కేసులో తన ప్రమేయం లేదని అన్నారు. హత్య కేసుకు సంబంధించి అన్ని కోణాల్లో 30 ప్రశ్నలు అడిగారని, అన్నింటికీ సవివరంగా సమాధానమిచ్చానని ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ కేసులో నా తప్పు ఉంటే బహిరంగంగా ఉరితీయాలని చెప్పానని, వివేకాను ఎవరు హత్య చేశారో అందిరి మనస్సాక్షికి తెలుసని అన్నారు. కావాలనే అందర్నీ ప్రశ్నిస్తున్నారని అన్నారు. గతంలో వివేకా హత్యకేసును అప్పట్లో సీబీఐ కావాలని జగన్ హైకోర్టులో రిట్ వేశారని, ఆయన సీఎం అయిన తర్వాత ఎందుకు సిట్ వేశారని ప్రశ్నించారు. ఈ కేసుకు సంబంధించి అన్ని పార్టీలు సీబీఐ కావాలని కోరుతున్నాయని ఆదినారాయణరెడ్డి అన్నారు. ఈ కేసుకు సంబంధించి గతవారం సిట్ అధికారులు టీడీపీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి డ్రైవర్ దస్తగిరి, ప్రకాష్‌లను ప్రశ్నించారు. ఇద్దరి నుంచి వివరాలు సేకరించారు. మరికొం దరు అనుమానితులు, సాక్ష్యుల్ని కూడా విచారణకు పిలుస్తున్నారు. ఆదినారా యణరెడ్డితో పాటూ మరికొందర్ని కూడా సిట్ అధికారులు ప్రశ్నించారు. మరికొం తమందిని కూడా ప్రశ్నించేందుకు సిద్ధమయ్యారు. ఎన్నికలకు ముందు మార్చి 15న వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్య కు గురయ్యారు. ఈ హత్యపై రాజకీయంగా పెద్ద దుమారమే రేగింది.. టీడీపీ-వైఎస్సార్‌సీపీ మధ్య మాటల యుద్ధం నడిచింది. జగన్ సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేశారు.. అప్పటి టీడీపీ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసినా నిందితులు మాత్రం దొరక లేదు. జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకా రం చేసిన తర్వాత కొత్తగా సిట్‌ను ఏర్పాటు చేశారు.

సమత భర్తకు ప్రభుత్వ ఉద్యోగం

కుమ్రంభీం ఆసిఫాబాద్,డిసెంబర్12 (ఆర్ఎన్ఎ): జిల్లాలోని లింగాపూర్ మండలం ఎల్లాపటార్ శివారులో అత్యాచారం, హత్యకు గురైన గిరిజన మహిళ సమత భర్తకు ప్రభుత్వం ఉపాధి కల్పించింది. రెవెన్యూశాఖలో అటెండర్‌గా ఉద్యోగావకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. ఈ మేరకు నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ హనుమంతు సమత భర్త గోపికి అందజేశారు. ఎమ్మెల్యే రేఖానాయక్ దగ్గరుండి గోపికి ఉద్యోగ నియామక ఉత్తర్వులిప్పించారు.

ముగిసిన మానవహక్కుల కమిషన్ పర్యటన

వివరాలతో ఢిల్లీకి వెళ్లిన సభ్యులు

హైదరాబాద్,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): వెటరినరీ డాక్టర్ దిశ హత్యాచారం కేసులో నిందితుల ఎన్‌కౌంటర్ విషయమై విచారించేందుకు వచ్చిన జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యుల రాష్ట్ర పర్యటన ముగిసింది. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు ఈ బృందం ఢిల్లీ బయలుదేరి వెళ్ళింది. తమ నివేదికను కమిషన్‌కు సభ్యులు అందించనున్నారు. సుప్రీంకోర్టు ఆదేశిస్తే... కమిటీ రూపొందించిన నివేదికను కోర్టుకు సమర్పిస్తారు. షాద్‌నగర్ ఎన్‌కౌంటర్ నిజ నిర్ధారణకు వచ్చిన సభ్యులు నాలుగు రోజుల పాటు పలు అంశాలపై వివరాలు సేకరించారు. సంఘటనా స్థలంతో పాటు మృతదేహాలను కమిటీ పరిశీలించింది. ఇక దిశ తల్లిదండ్రులు, సోదరితో మాట్లాడి ఘటన వివరాలను సేకరించారు. ఎన్ కౌంటర్‌లో చనిపోయిన నిందితుల కుటుంబ సభ్యులను కూడా కలిశారు. ఎన్‌కౌంటర్‌పై వారి ఆరోపణలు, అభ్యంతరాలను సైతం పరిగణలోకి తీసుకున్నారు. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులను కలిసి అసలు ఆ రోజు ఏం జరిగిందన్న దానిపై వివరాలు తెలుసుకున్నారు. ఘటనా స్థలంలో పంచనామా నిర్వహించిన తహసీల్దార్లనూ ప్రశ్నించారు. నలుగురు మృతులకు సంబంధించిన డీఎన్ఏ, ఫోరెన్సిక్ నివేదిక ఇంకా రాకపోవడంతో వాటిని ఢిల్లీకి పంపించాలని సైబరాబాద్ పోలీసులకు కమిటీ సూచించింది. ఎన్‌కౌంటర్‌పై నిజనిర్ధారణకు వచ్చిన ఏడుగురు సభ్యుల కమిటీకి సీనియర్ ఎన్నీ మంజిల్గ్ ÷ల్గ÷నీ నేతృత్వం వహిస్తున్నారు.

ఇస్రో మరో గగన విజయం

విజయవంతంగా రీశాట్2బీఆర్1 ఉపగ్రహ పరీక్ష
కక్షలోకి పది ఉపగ్రహాలు చేరిక

బెంగళూరు,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): గగన చరిత్రలో ఇస్రో మరో మైలురాయి దాటింది. రీశాట్2బీఆర్1 ఉపగ్రహాన్ని ఇవాళ విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టారు. దీంతో ఇస్రో సరికొత్త మైలురాయిని అందుకున్నది. రీశాట్2తో పాటు మరో 9 ఉపగ్రహాలను ప్రయోగించారు. మొత్తం పది ఉపగ్రహాలు నిర్దేశిత కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశించాయి. పీఎస్ఎల్వీసీ-48 రాకెట్‌తో ఈ ఉపగ్రహాలను ప్రయోగించారు. రీశాట్2 సోలార్ ప్యానెల్స్‌ను విజయవంతంగా తెరుచుకున్నట్లు ఇస్రో శాస్త్రవేత్తలు చెప్పారు. విదేశాలకు చెందిన శాటిలైట్లలో ఇజ్రాయిల్, ఇటలీ, జపాన్, అమెరికా దేశాలకు చెందినవి ఉన్నాయి. పీఎస్ఎల్వీ సీ-48 రాకెట్ అన్ని శాటిలైట్లను నిర్దేశిత కక్ష్యలోకి తీసుకువెళ్లింది. 576 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి రీశాట్‌ను ప్రవేశపెట్టారు. శ్రీహరికోట నుంచి రాకెట్‌ను ప్రయోగించడం ఇది 75వ సారి. దాంట్లో పీఎస్ఎల్వీ రాకెట్‌ను ప్రయోగించడం ఇది 50వ సారి. ఇదో కొత్త రికార్డు అని ఇస్రో చైర్మన్ శివన్ చెప్పారు. రాకెట్ తీసుకువెళ్లిన పేలోడ్‌లో 108 సబ్‌సిస్టమ్స్ ఉన్నాయని ఇస్రో శాస్త్రవేత్తలు వెల్లడించారు. పీఎస్ఎల్వీ సక్సెస్ రేటు 96 శాతంగా ఉంది. తాజా రాకెట్‌ను కొత్త లాంచ్ ప్యాడ్‌ను ప్రయోగించారు.

ప్రతి బాలికకు ఆత్మరక్షణ అవసరం

అందుకు సంబంధించిన శిక్షణ అందించాలి
కళరియపట్టు ప్రదర్శనలో గవర్నర్ తమిళిసై

హైదరాబాద్,డిసెంబర్12(ఆర్ఎన్ఎ):ప్రతి ఆడపిల్ల ఆత్మరక్షణకు సంబంధించిన శిక్షణ తీసుకోవాలని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. తద్వారా ఎలాంటి ప్రమాదం నుంచయినా స్వీయరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. బుధవారం రామగుండంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠవాల ప్రాంగణంలో బాలికలు నిర్వహించిన కళరిపయట్టు కళా ప్రదర్శనను గవర్నర్‌దంపతులు తిలకించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ ఆత్మరక్షణకు అవసరమైన విద్యలు నేర్చుకోవడం వల్ల జీవితంలో ఉపయోగపడుతుందన్నారు. అంతేకాకుండా యువతులు శారీరకంగా,మానసికంగా ధృడంగా ఉండేందుకు ఇవి ఉపయోగపడతాయని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 15వేల మంది బాలికలకు స్వదేశీ ఆత్మరక్షణ శిక్షణ అయిన కళరియపట్టులో తీర్ఫిదు ఇస్తున్న కలెక్టర్ శ్రీదేవసేనను గవర్నర్ అభినందించారు. బాలికలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తిస్థాయిలో కళరిపట్టు అభ్యసించాలని, దానిని జీవితంలో అవసరమైనప్పుడు ఉపయోగించాలని అన్నారు. ఆడపిల్లలు తమ ఇంటి వద్దఉన్న ఇతర బాలికలకు సైతం దీనిని నేర్పించాలని గవర్నర్ విజ్ఞప్తిచేశారు. రాష్ట్రంలోని ప్రతి బాలికకు ఆత్మరక్షణకు సంబంధించిన శిక్షణ అందించాలని పెద్దపల్లి రాష్ట్రానికే కాదు, దేశానికి కూడా ఆదర్శంగా నిలుస్తుందన్నాగవర్నర్ అన్నారు. విద్యార్థుల విద్యాభ్యాసం కరికులంలో ఆత్మరక్షణ కళలు భాగస్వామ్యం కావాలని, ఆత్మరక్షణ కళలునేర్చుకోవడం ద్వారా విపత్కర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోగలుగుతారని అన్నారు. ఆత్మరక్షణ రంగంలో స్వదేశీ కళలు సమర్థవంతంగా ఉన్నాయన్నారు. వీటికి ప్రాచుర్యంకల్పించే దిశగా కృషి చేస్తున్నదా. శివను గవర్నర్ అభినందించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యోగాకు గుర్తింపు తెస్తూ జూన్ 21ని ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించేలా కృషి చేశారని అదే విధంగా దేశీయ ఆత్మరక్షణ కళలకు సైతం ప్రపంచ వ్యాప్త గుర్తింపు తీసుకు వచ్చే దిశలో కృషి చేయాలని గవర్నర్ ఎర్కొన్నారు. ఆత్మరక్షణ కళలతో పాటు విద్యార్థులు భోజన అలవాట్లను సైతం మెరుగుపర్చుకోవాలన్నారు. బాలికలకు ఆత్మరక్షణ కళలు అందించేందుకు కేరళ నుంచి 30 మంది శిక్షకులను ఏర్పాటుచేసి 45 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ అందిస్తున్న కలెక్టర్ దేవసేను గవర్నర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దేవసేనతో పాటు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, జిల్లా జాయింట్ కలెక్టర్ వనజాదేవి తదితరులు పాల్గొన్నారు.

గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణ

డబుల్ ఇళ్లతో మారనున్న రాష్ట్రం
అర్హులందరికీ గూడు కల్పించడమే కెసిఆర్ లక్ష్యం
ఎమ్మెల్యే శంకర్ నాయక్

మహబూబాబాద్,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): గుడిసెలు లేని తెలంగాణ రాష్ట్రం దిశగా టీఆర్ఎస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఎమ్మెల్యే బాణోత్ శంకర్ నాయక్ అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు తెలంగాణలో ఓ విప్లవమని అన్నారు. వీటితో పేదలకు గూడు కల్పించిన ఘనత సిఎం కెసిఆర్‌దని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని నెల్లికుదురు మండలం నైనాల గ్రామంలో రూ. కోటి 26 లక్షల నిధులతో నిర్మించ తలపెట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్లకు ఎమ్మెల్యే బాణోత్ శంకర్ నాయక్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో శంకర్ నాయక్ మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి డబుల్ బెడ్‌రూం ఇళ్ళు కట్టిస్తామన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. సీఎం కేసీఆర్ రైతాంగానికి భర

జిఎస్టీ శ్లాబుల్లో మార్పులకు రంగం సిద్ధం

18న జరిగే మండలి సమావేశంలో చర్చించే అవకాశం

న్యూఢిల్లీ,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): రాబడుల్లో లోటును భర్తీ చేసుకునేందుకు వచ్చే ఏప్రిల్ నుంచి జిఎస్టి రేట్లలో మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఎక్కువ ధరలున్న ఉత్పత్తులు, సేవా పన్నులపరంగా చూస్తే ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచే మార్పాలని జిఎస్టి మండలి ఈ మేరకు మొత్తం రేట్ల శ్లాబ్‌లను ప్రక్షాళన చేయనున్నట్లు సమాచారం. రాబడుల్లో సంక్షోభం రావడంతో లోటుభర్తీకి ప్రభుత్వం ఇపుడిపుడే చర్యలు చేపట్టింది. ఐదుశాతం శ్లాబ్‌ను కూడా ఆరు నుంచి 8శాతానికి మారుస్తుందని అంచనా. ఇక 12శాతం శ్లాబ్‌ను తీసివేయాలని కూడా చూస్తోంది. ఈ శ్లాబ్ స్థానంలో కొన్నింటిపై 18శాతం శ్లాబ్‌ను ప్రవేశపెట్టేందుకు మండలి యోచిస్తున్నట్లు సమాచారం. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జిఎస్టీ మండలి సమావేశం ఈ నెల 18వ తేదీ జరగనున్నది.అంతేకాకుండా 5,12,18,28 శ్లాబ్‌లను కూడాప్రక్షాళన చేయాలని చూస్తున్నారు. 28శాతం కేటగిరీకి మరికొంత సుంకం విధించాలని, ఒకటి శాతం నుంచి 25శాతం వరకూ సుంకాలు కూడా విధించాలని చూస్తు న్నది. కేంద్ర రాష్ట్రాల నుంచి వచ్చిన కొందరు అధికారుల బృందం మంగళవారం సమావేశం అయి రేట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి సిఫారసులు చేసారు. ఐదు నుంచి ఎనిమిది శాతం 15 శాతం నుంచి 15శాతానికి మార్పాల న్నది కొత్త ప్రతిపాదనలుగా ఉన్నాయి. జిఎస్టీ మండలిలో ఈ అధికారుల బృందం ఇచ్చిన సిఫారసులపై విస్తృత స్థాయి చర్చజరగ నున్నది. కేరళ ఆర్థికమంత్రి థామస్ ఇసాక్ మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ జరిగే జిఎస్టి మండలి సమా వేశంలో కొత్త రేట్ నిర్మాణ క్రమాన్ని ప్రకటించనున్నట్లు చెపుతున్నారు. దిగువస్థాయిలో ఉన్న శ్లాబ్‌లను మార్చడానికి రాష్ట్రాలఆర్థిక మంత్రులు మాత్రం అంగీకరించడంలేదు. జిఎస్టి రాబడులను సమీక్షించడంతోపాటు అనేక రాష్ట్రాలకు బకాయిలున్న పరిహారం చెల్లింపులపై కూడా చర్చిస్తారు. కొన్ని శ్లాబులను విలీనంచేసే ప్రతిపాదన కూడా తెచ్చారు. మొత్తం శ్లాబ్‌లను మూడుకు మించకుండా చూడాలని కూడా అధికారులు సిఫారసు చేసారు. కొన్ని సేవలపై సెస్‌ను విధించాలన్న ప్రతిపాదన కూడా వచ్చింది. కేంద్ర జిఎస్టి రాబడులు బ్జడెట్ అంచనాలకు అనుగుణంగా లేవు. 40శాతం దిగజారాయి. ఏప్రిల్ నవం బరు మధ్యకాలంలోనే హెచ్చు తగ్గులున్నాయి.కేంద్ర జిఎస్టి రాబడులు ఏప్రిల్ -నవంబరు నెలల్లో 3,28,365 కోట్లుగా ఉంది. బ్జడెట్ అంచనాలు మాత్రం 5,26,000 రూపాయలుగా ఉన్నాయి. 2018-19లో సిజిఎస్టి రాబడు లు 4,57,534 కోట్లుగా ఉన్నాయి. ఇక అంచనాల పరం గా చూస్తే 6,03,900గా నిలిచింది. 2017-18పరంగా సిజిఎస్టి రాబడులు 2,03,261 కోట్లుగా ఉంది. జిడిపి వృద్ధి 26 త్రైమాసికాల కనిష్టానికి చేరింది. 4.5శాతంగా ఉంది. 2012-13నాటి కనిష్టస్థాయిని నమోదు చేసింది. అప్పట్లో 4.3శాతం మాత్రమే జిడిపి వృద్ధిరేటుగా వచ్చింది. రాబడులు పెంచేందుకు వీలుగా ఇప్పటికే జిఎస్టి మండలి అన్ని రాష్ట్రాలకు లేఖలు రాసింది.

ఆర్టీసీ సమ్మె విరమణతో మళ్లీ పెరిగిన ట్రాఫిక్

నగర రోడ్ల తీరుతో తప్పని కష్టాలు

మెట్రోకు తగ్గిన ప్రయాణికులు

హైదరాబాద్,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): సుదీర్ఘ కాలంగా కొనసాగిన ఆర్టీసీ సమ్మె ముగిసి బస్సులు రోడ్డెక్కడంతో మళ్లీ ట్రాఫిక్కష్టాలు మొదలయ్యాయి. ప్రజలకు రవాణా అందుబాటులోకి వచ్చిన ట్రాఫిక్ చిక్కులు తప్పడం లేదు. ప్రధాన కూడళ్లలో యూటర్నల్కారణంగా పరిస్థితి దారుణంగా ఉంటోంది. బస్సులకు యూటర్న్ వద్ద ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మరోవైపు నగరరోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయి. వాటిని చక్కబెట్టే ప్రయత్నాలు సాగడం లేదు. రోడ్లను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగిస్తామని మంత్రి కెటిఆర్ ప్రకటించినా ఎక్కడా ప్రయత్నాలు మొదలు కాలేదు. ఉదయం సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ చిక్కులు తప్పడం లేదు. సమ్మె కాలంలో మెట్రోను ఆశ్రయించిన ప్రజలు ఇప్పుడు మళ్లీ ఆర్టీసీని ఆశ్రయించడంతో మెట్రోలో రద్దీ తగ్గింది. సమ్మెతో ఇంతకాలం మెట్రో రైళ్లు నిత్యం కిటకిటలాడాయి. సుమారు 52 రోజుల పాటు జరిగిన సమ్మెతో రెండు మెట్రో కారిడార్‌లలో ఉదయం నుంచి రాత్రి వరకు మెట్రో రైళ్లు అందుబాటులో ఉండడంతో నగరవాసులు మెట్రోనే ఆశ్రయించారు. కాగా ఆర్టీసీ సమ్మె ముగియడం, సిటీ ఆర్టీసీ బస్సుల పునరాగమనంతో మెట్రోలో ప్రయాణికుల రద్దీ క్రమంగా తగ్గుతోంది. సమ్మె సమయంలో మెట్రోలో ప్రతి రోజూ 4లక్షల మందికి పైగా ప్రయాణం చేశారు.ఆర్టీసీ సమ్మె సమయంలో బస్సులు అతి తక్కువగా ఉండగా ప్రస్తుతం సిటీ బస్సులు 3వేలకు పైగా తిరుగుతున్నాయి. దీంతో నగరవాసులు ఆయా మార్గాల్లో ఆర్టీసీ బస్సులనే ఆశ్రయిస్తుండడంతో మెట్రోలో ప్రయాణికుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. మెట్రో కంటే బస్సు చార్జీలు తక్కువగా ఉండడం, బస్సులు అందుబాటులో ఉన్న వారు చాలామంది ఉండడంతో మెట్రోలో ప్రయాణించే వారి సంఖ్య తగ్గిందని మెట్రో అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఒక్కసారిగా 20-30వేలకు తగ్గిందని మెట్రో అధికారులు పేర్కొంటున్నారు. ఇటీవలే హైటెక్ సిటీ మెట్రో కారిడార్‌లో ఎంతో కీలకమైన రాయిదుర్గం మెట్రోస్టేషన్‌ను నవంబర్ 29నే ప్రారంభించడంతో మెట్రోలో ఐటీ ఉద్యోగులు భారీ సంఖ్యలోనే ప్రయాణం చేస్తున్నారు. ర్టీసీ బస్సులు పూర్తి స్థాయిలో నడుస్తుండగా, కొంత మేర ప్రయాణికుల సంఖ్య తగ్గినా రాయిదుర్గం వరకు మెట్రో మార్గం పొడిగింపు వల్ల రద్దీ కొంత పెరుగుతోందని తెలిపారు. మరో రెండు నెలల్లో మెట్రో ప్రయాణికుల సంఖ్య స్థిరంగా ఉంటుందని, అప్పటి వరకు ఎక్కువ, తక్కువగా ఉండే అవకాశం ఉందని మెట్రో అధికారులు అభిప్రాయపడుతున్నారు.

కేసీఆర్‌కు జగ్గారెడ్డి శుభాకాంక్షలు

మంచి పాలన అందించాలని ఆకాంక్ష

హామీలపై దృష్టి పెట్టాలని వినతి

అప్పుల తెలంగాణగా మార్చారని విమర్శలు

హైదరాబాద్,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సంగారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది పాలన పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి, మంత్రులకు సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చి ఏడాది పాలన పూర్తి చేసుకున్న సిఎం కెసిఆర్‌కు సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి ఆరోగ్యంగా ఉండి మంచి పాలన అందిచాలని ఆశిస్తున్నానని ఆయన అన్నారు. ఎన్నికల హామీలు ఇంకా ఎందుకు నెరవేర్చలేదని జగ్గారెడ్డి ప్రశ్నించారు. రైతు రుణమాఫీ ఇప్పటి వరకు ఇవ్వలేదని, రాష్ట్రంలో అవినీతి లేకుండా చేస్తానన్నారని, తెలంగాణ అవినీతి లేని రాష్ట్రంగా ఉందా? అని ప్రశ్నించారు. అక్షరాస్యతలో తెలంగాణ దేశంలో 13వ స్థానంలో ఉండటం బాధాకరమన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మూసివేయాల్సిన దుస్థితి ఎందుకు వచ్చిందన్నారు. హత్యలు ఆత్మహత్యలతో రాష్ట్రం మర్డర్ల రాష్ట్రంగా మారిందన్నారు. కాలేజిలకు టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సొంత భవనం కూడా నిర్మించలేదని విమర్శించారు. గ్రామ పంచాయితీలకు, మున్సిపాలిటీలకు నిధులు ఇవ్వకుంటే అభివృద్ధి ఎలా జరుగుతుందని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

గురువారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నించారు. 17 వేల కోట్ల మిగులు ఆదాయంతో దేశంలో హుందాగా ఉన్న తెలంగాణ, నేడు కేసీఆర్ అసమర్థ పాలన వల్ల 3 లక్షల కోట్ల అప్పులతో దివాళా రాష్ట్రంగా మారిపోయిందని విమర్శించారు. నిరుద్యోగ భృతి, రుణమాఫీ, కొత్త ఉద్యోగాలు, పీఆర్సీ, రైతు బంధు, మద్దతు ధరలు, ధరల నియంత్రణలలో ఏవీ అమలు కాలేదు. అవినీతిలో 5వ స్థానం, విద్యలో 13వ స్థానంలో ఉండడం బాధాకరం. విద్యా, వైద్యం పరిస్థితి దారుణంగా ఉందన్నారు. హత్యలు,అత్యాచారాలు పెరిగిపోయాయి. రోడ్లపైన హత్యలు జరుగుతున్నాయి. మహిళల పట్ల ప్రభుత్వా నికి చిన్న చూపు ఉంది. శాంతి భద్రతల విఘాతంలో దేశంలో రెండోస్థానంలో ఉండడం ఆందోళన కలిగి స్తోంది. తెలంగాణ అంటే చెడ్డపేరు వచ్చేవిధంగా మారిపోయిందని వ్యాఖ్యానించారు. ఇంకా రెవెన్యూ ప్రక్షాళన అంటూ ఇంకా 11లక్షల మంది రైతులకు పాసుబుక్కులు ఇవ్వలేదు.

పంచాయితీలకు, మున్సి పాలిటీ లకు నిధులు లేవు. ప్రజా సమస్యలపై ఎమ్మెల్యేలు, మంత్రులు అడిగే పరిస్థితి లేదు. గతంలో ఎమ్మెల్యేకు ఏడాదికి మూడు కోట్లు ఇచ్చేవారు. ఇప్పుడు ఒక్క పైసా లేదు. ప్రజలకు ఏం సమాధానం చెప్పాలి? సంగారెడ్డి ప్రజలకు ఏం చేయాలో అర్థం కావడం లేదు. గతంలో సింగూరు, మంజీరా నీరు బయటకు వదలొద్దంటే హరీష్‌రావు వినలేదు. ఇప్పుడు సంగారెడ్డి ప్రజలు నీరులేక ఇబ్బంది పడుతున్నారు. నేను ప్రభుత్వాన్ని విమర్శించట్లేదు. ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రికి గుర్తు చేస్తున్నానంటూ వివరించారు.

తెలంగాణ కాదు..

అప్పుల తెలంగాణగా మార్చారు

- ఆరేళ్లలో కేసీఆర్, ఆయన కుటుంబ ఆస్తులు పెరిగాయి
- ప్రతీ ఇంటికి తాగునీరు పేరుతో దోపిడీకి పాల్పడ్డారు
- అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు
- ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదు
- కాంగ్రెస్ ఎంపీ రేవంత్‌రెడ్డి

న్యూఢిల్లీ, డిసెంబర్12(ఆర్ఎన్ఎ) : బంగారు తెలంగాణగా మారుస్తామంటూ రెండుసార్లు అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ ప్రభుత్వం.. అప్పుల తెలంగాణగా మార్చారని కాంగ్రెస్ ఎంపీ రేవంత్‌రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన ఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు..

రెండోసారి కేసీఆర్ సీఎం అయ్యి ఏడాది పూర్తయిందని.. ముఖ్యమంత్రిగా ఆయన విఫలం అయ్యారని ఆరోపించారు. రాష్ట్ర ఏర్పాటు సమయంలో మిగులు బ్జడెట్‌తో ఉన్న తెలంగాణకు ఇప్పుడు మూడు లక్షల కోట్ల రూపాయల అప్పులు ఉన్నాయని చెప్పారు. బంగారు తెలంగాణ కాదు.. బొందలగడ్డ తెలంగాణ, బాకీల తెలంగాణగా మార్చారని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర విషాదంలో ఉన్నారని రేవంత్ తెలిపారు. డబుల్ బెడ్రూమ్, మూడెకరాల భూమి, రుణమాఫీ సహా అన్ని అంశాల్లో ప్రభుత్వం విఫలమైందన్నారు. కేసీఆర్ ఇంకా ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నమే చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆరేళ్లలో కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులు ఎంత పెరిగాయో ప్రజలు చూడాలన్నారు. ప్రాజెక్టుల పేరుతో దండుకున్న డబ్బులు ఎవరి ఖాతాలో పడ్డాయో ప్రజలు తెలుసుకోవాలని సూచించారు. ప్రతీ ఇంటికి తాగునీరు పేరుతో దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చెప్పిన లెక్కల ప్రకారం ఇంకా తాగునీరు అందని గ్రామాలు ఉన్నాయని వెల్లడించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. చిన్నచిన్న ప్రాజెక్టులను పక్కన పెట్టి పెద్ద ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తూ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా లోపించాయని పేర్కొన్నారు.

రైతుల ఆత్మహత్యలు, ఇంటర్ విద్యార్థుల ఆత్యహత్యలు, ఆర్టీసీ కార్మికుల ఆత్మహత్యలు జరిగితే పట్టించుకోని పరిస్థితి నెలకొందన్నారు. మద్యపానం అమ్మకాల్లో మాత్రమే తెలంగాణ అత్యంత ప్రగతి సాధించిందని ఎద్దేవా చేశారు. మద్యం కంపెనీల కమీషన్లకు కక్కుర్తి పడి రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరలు పెంచేందుకు సిద్ధమైందన్నారు.

మద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదాయ వనరుగానే చూస్తుందని చెప్పారు. గతంలో సాయపడ్డ అధికారి సోమేశ్ కుమార్‌కు కీలక శాఖలు ఇచ్చి వేల కోట్లు కొల్లగొట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని రేవంత్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఆరేళ్ల పాలనలో కేసీఆర్ దోపియే ధ్యేయంగా పనిచేస్తున్నారని, ప్రజలకు కేవలం అరకొర ఆశచూపి మిగిలిన సొమ్మును దోచుకుంటూ వారి కుటుంబ సభ్యుల జేబులు నింపుతున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు.

పౌరసత్వ బిల్లుకు వ్యతిరేకం

- ధరల పెరుగుదల ప్రభుత్వాలకు పట్టడంలేదు
- మద్యం విక్రయాలపై నియంత్రణ తేవాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి

సిద్దిపేట, డిసెంబర్12(ఆర్ఎన్ఎ) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పౌరసత్వ (సవరణ) బిల్లును వ్యతిరేకిస్తున్నామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ సీపీఐ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉల్లిగడ్డ ధరలతో సహా నిత్యావసరాల వస్తువుల ధరలు పెరిగి సామాన్యులు ఇబ్బందులు పడుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతు బంధు పథకం కింద రైతులకు ఖరీఫ్ సహాయాన్ని త్వరగా అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం తరపున ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు వెంటనే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యం దుకాణాలకు పర్మిట్లు ఇవ్వడంతో మద్యానికి బానిసలైన యువకులు మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ ఆరేళ్ల పాలనలో కేవలం మాటలతోనే ప్రజలను మోసం చేస్తూ వస్తున్నారని అన్నారు. బంగారు తెలంగాణగా మారుస్తామంటూ అన్ని వర్గాలకు ఆశలు చూపుతూ మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సమస్యలను ఎవరికి తెలియజేయాలో అర్థంకాని పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారని అన్నారు. సీఎం కేసీఆర్ తన తీరును మార్చుకోవాలని, రాబోయే కాలంలో ప్రజల అవసరాలకు గుణంగా పాలన సాగించాలని వెంకటరెడ్డి సూచించారు. లేకుంటే ప్రజా సమస్యల పరిష్కారంపై సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు.

ఈశాన్యంలో హింసను ప్రేరేపిస్తున్న కాంగ్రెస్

మండిపడ్డ కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

న్యూఢిల్లీ,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): కాంగ్రెస్ పార్టీ ఈశాన్య రాష్ట్రాల్లో మింసను ప్రేరేపిస్తోందని లోక్‌సభలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఆరోపించారు. సిటిజెన్‌షిప్ అమెండ్‌మెంట్ బిల్ (కాబ్) ఆమోదం పొందిన అనంతరం ఈశాన్య రాష్ట్రాల్లో ప్రజలు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. అక్కడ ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో కేంద్రం సైన్యాన్ని మోహరించింది. అయితే ఇదంతా కాంగ్రెస్ వల్లనే అని ప్రహ్లాద్ అన్నారు. పౌరసత్వ సవరణ బిల్లు 2019కి నిరసనగా అసోంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బుధవారం రాత్రి ఆందోళనకారులు దులియాజన్‌లోని కేంద్రమంత్రి రామేశ్వర్ తేలి నివాసంపై దాడి చేశారు. నిరసనకారుల దాడి కారణంగా మంత్రి నివాసంలోని పలు ఆస్తులు ధ్వంసమైనట్టు అధికారులు వెల్లడించారు. కేంద్ర ఆహార తయారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రిగా పనిచేస్తున్న రామేశ్వర్ తేలి... ప్రస్తుతం దిబ్రుగఢ్ నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాగా అంతకుముందు నిరసన కారులు దిబ్రుగఢ్‌లోని సీఎం శర్వానంద సోనోవాల్ నివాసంపై రాళ్లు రువ్వారు. బీజేపీ ఎమ్మెల్యే ప్రశాంత ఫుకాన్, ఆ పార్టీ నేత సుభాష్ దత్తా నివాసాలపైనా నిరసనకారులు దాడికి పాల్పడినట్టు అధికారులు తెలిపారు. అసోంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న గువాహటి, టిన్సుకియా, దిబ్రగఢ్, జోర్హాట్ జిల్లాల్లో సైనిక బలగాలను మోహరించారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలకు చెందిన ముస్లిమేతర శరణార్థులకు పౌరసత్వం ప్రసాదించే ఈ బిల్లు నిన్న రాజ్యసభలో ఆమోదం పొందింది. సోమవారం ఈ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించిన సంగతి తెలిసిందే.

నేటినుంచి 3రోజుల పాటు మీసేవ బంద్

నిజామాబాద్,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): ఈ నెల13 శుక్రవరాం నుంచి మరో మూడు రోజుల వరకు మీ సేవా కేంద్రాలు పనిచేయవని నిజామాబాద్ జిల్లా ఈడీఎం కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. మీ-సేవా డేటా బేస్ కార్యకలాపాలను మెరుగుపర్చనున్న కారణంగా ఈ విరామం ఉంటుందని ఆయన ప్రజలకు తెలిపారు. జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 13 డిసెంబర్ రాత్రి 7 గంటల నుంచి 16 డిసెంబర్ ఉదయం వరకు మీ సేవా కేంద్రాలు బందుంటాయని సమాచారం. తిరిగి డిసెంబర్ 16 ఉదయం 8 గంటల నుంచి మీ సేవా కేంద్రాల సేవలు అందుబాటులోకి వస్తాయనీ, అందుకు గాను ప్రజలందరూ సహకరించాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న బైక్: వ్యక్తి మృతి

ఖమ్మం,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): నిలిపి ఉంచిన ట్రాక్టర్‌ను ఓ ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న వ్యక్తి అక్కడే మరణించగా.. మరొక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన తిరుమలాయపాలెం మండలం, పిండిప్రోలు వద్ద జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదంలో మరణించిన వ్యక్తిని, గాయపడిన మరో వ్యక్తిని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు నిరుద్యోగులకు జాబ్‌మేళా

రంగారెడ్డి,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): ప్రైవేట్ సంస్థల్లో ఈనెల 13న నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రశాంతి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు శుక్రవారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలకు హాజరు కావొచ్చన్నారు. వివిధ రకంపెనీల్లో 850 ఉద్యోగాలు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. జీతం రూ.10వేల నుంచి 25వేల వరకు ఉంటుందన్నారు. హైదరాబాద్‌లో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఎస్సెసీ, ఐటీఐ డిప్లొమా, గ్రాడ్యుయేట్, పీజీ చదివినవారు ఈ ఉద్యోగాల ఎంపికకు హాజరు కావాలన్నారు. ఐసీఐసీఐ, ఎస్‌బీఐ, జస్ట్ డయల్, ఎస్‌వీఎల్, భప్యం డెవలపర్స్ తదితర కంపెనీల్లో మల్టీఫుల్ ఉద్యోగావకాశాలు ఉన్నట్లు వెల్లడించారు.

ముజఫర్‌పూర్ తీర్పు జనవరికి వాయిదా

న్యూఢిల్లీ,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): బీహార్ ముజఫర్‌పూర్‌లో షెల్టర్ హోం కేసులో తీర్పును వచ్చే ఏడాది జనవరి 14వ తేదీకి వాయిదా వేశారు. వాస్తవానికి ఈ కేసులో తీర్పును నేడు వెలువరించాల్సి ఉంది. అయితే సంబంధిత న్యాయమూర్తి అందుబాటులో లేకపోవడంతో తీర్పును వాయిదా వేశారు. ముజఫర్‌పూర్‌లోని షెల్టర్ హోంలో అనేకమంది బాలికలను లైంగిక వేధింపులకు గురి చేసి, భౌతికంగా హింసించారు.

పాకిస్థాన్ దేవాలయానికి..

భారత్ యాత్రీకులు

- వారికోసం ప్రభుత్వం అన్నిఏర్పాట్లు చేసింది
- ఇటీపీబీ సయ్యద్ ఫరాజ్ అబ్బాస్

ఆఫ్ఘనిస్థాన్, డిసెంబర్12(ఆర్ఎన్ఎ): పాకిస్తాన్ పంజాబ్ ప్రావిన్స్‌లోని కటాస్ రాజ్ ఆలయానికి భారతదేశం నుండి 100 మంది హిందూ యాత్రికులు రాబోతున్నారని పాకిస్థాన్ తెలిపింది. హిందూ యాత్రికులు శుక్రవారం వాగా సరిహద్దు దాటి శనివారంనాటికి కటాస్ రాజ్ వద్దకు చేరుకుంటారని డిప్యూటీ సెక్రటరీ ఎవాక్యూ ప్రాపర్టీ ట్రస్ట్ బోర్డ్ (ఇటిపిబి) సయ్యద్ ఫరాజ్ అబ్బాస్ తెలిపారు. భారత్ నుంచి వచ్చే యాత్రీకుల కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. కాగా కటాస్ రాజ్ ఆలయం అనేక హిందూ దేవాలయాల సముదాయం. ఈ సముదాయం కటాస్ అనే చెరువు చుట్టూ ఉంది, దీనిని హిందువులు పవిత్రంగా భావిస్తారు. దీంతో భారత్ నుంచి ప్రతీ సంవత్సరం పాకిస్థాన్ కు యాత్రీకులు భారీగా తరలివెళుతుంటారు. సాధారణంగా సంవత్సరానికి రెండుసార్లు అంటే నవంబర్, డిసెంబరులో ఒకసారి లేదా ఫిబ్రవరిలో ఒకసారి కటాస్ రాజ్ దేవాలని భారత్ లోని హిందూ యాత్రీకులు సందర్శిస్తారు. వీరికోసం చక్వాల్ డిప్యూటీ కమిషనర్ రిటైర్డ్ కెప్టెన్ అబ్దుల్ సత్తార్ ఎసాని భారత యాత్రికుల కోసం చేసిన ఏర్పాట్లు సమీక్షించారు. కాగా ఉగ్రవాదులకు కేంద్రంగా ఉన్న పాకిస్తాన్ సుందరమైన ప్రదేశాలకు నిలయం. టూరిజంపై పాక్ యాత్రీకులు పాక్ కు వెళ్లనున్నారు.

బ్రాండ్ హైదరాబాద్‌ను..

బ్రాండీ హైదరాబాద్‌గా మార్చారు

- కేసీఆర్ నినాదం బార్ బడావో.. బార్ బచావో
- మద్యంతో నేరాలు ఎక్కువైనా పట్టించుకోవటంలేదు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్
- మద్య నియంత్రణకై డి.కె. అరుణ దీక్ష

హైదరాబాద్, డిసెంబర్12(ఆర్ఎన్ఎ) : రాష్ట్రంలో మద్యాన్ని ప్రభుత్వం ఏరులైపారిస్తుందని, మద్యంతో నేరాలు ఎక్కువైనా సీఎం కేసీఆర్ పట్టించుకోవటం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ విమర్శించారు. మద్యంపై రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ ఉండాలని గురువారం హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద మాజీ మంత్రి, బీజేపీ నేత డి.కె. అరుణ దీక్ష చేపట్టారు. ఈ దీక్షా శిబిరంలో లక్ష్మణ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో లిక్కర్ ఏరులైపారుతున్నా ప్రభుత్వం పట్టించుకుంటలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలునేరాలకు మద్యమే ముఖ్యకారమని అన్నారు. బ్రాండ్ హైదరాబాద్ ను బ్రాండీ హైదరాబాద్ గా మార్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే చెందుతుందని అన్నారు. ట్విటర్ లో పిట్ట కేటీఆర్ మాత్రం గొప్పలకు పోతాడని చెప్పారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన కేసీఆర్.. ఇప్పుడు ఆదాయంకోసం మద్యాను ఏరులైపారిస్తున్నారని లక్ష్మణ్ అన్నారు. తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్ కు చెందుతుందని అన్నారు. మద్యనియంత్రణ శాఖను.. మద్యాన్ని పెంచే శాఖగా మార్చారని లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆదాయం 80వేల కోట్ల రూపాయల రాబడి ఉంటే.. 20వేల కోట్లు మద్యం అమ్మకంద్వారా రాబడుతోందని ఆయన చెప్పారు. మనది గాని పబ్ కల్చర్ ను ప్రజలనెత్తిన రుద్దుతున్నారని అన్నారు. మద్యం ద్వారా ఎన్నినేరాలు జరిగినా ప్రజలకు చీమకుట్టకుండా లేదని చెప్పారు. బీజేపీ బేటీ బచావో.. బేటీ పడావో అంటే.. కేసీఆర్ మాత్రం బార్ బచావో బార్ బడావో అని అంటున్నరని లక్ష్మణ్ విమర్శించారు.

విత్తనోత్పత్తిలో మరింత ముందుకెళ్లాలి

టీఎస్ సీడ్స్ బ్రాండ్ లోగో ఆవిష్కరణలో మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): విత్తనోత్పత్తి రంగంలో మనం మరింత ముందుకెళ్లాల్సి ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మన రాష్ట్రంలో ఉత్పత్తి చేసే విధానానికి ఇతర రాష్ట్రాల్లో మంచి డిమాండ్ ఉందన్నారు. రవీంద్ర భారతిలో టీఎస్ సీడ్స్ బ్రాండ్ లోగోను మంత్రి నిరంజన్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తాను కూడా ఒక విత్తన రైతునే అని పేర్కొన్నారు. ఇతర దేశాలకు విత్తనాల ఎగుమతి లక్ష్యంగా విత్తనోత్పత్తి చేయాలన్నారు. క్రాప్ కాలనీలతో వ్యవసాయాన్ని బలోపేతం చేయాలనేది సీఎం కేసీఆర్ ఆలోచన అని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. మొక్కజొన్నకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉం